Email:prajamantalu@gmail.com www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి: 4 సంచిక: 133

పేజీలు - 8 వెల- రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 12, నవంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## పీజీ వరకు బాలికలకు ఉచిత విద్య


3లో..

## తెలుగు చిత్రపరిశ్రమలో మరో విషాదం

- అలనాటి నటుడు చంద్రమోహన్ కన్నుమూత
- ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి
- వందలాది చిత్రాలతో అలరించిన దిగ్గజ నటుడు



హైదరాబాద్,నవంబర్11 : తెలుగు చలన చిత్రపరిశ్రమలో మరో తీవ్ర విషాదం నెలకొంది. దీపావళికి ఒక రోజు ముందు చీకట్లు అలముకున్నాయి. వెలుగుల దివ్వె దీపావళి చిత్రపరిశ్రమలో చీకట్లు నింపింది. ప్రముఖ సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతి చెందారు. ప్రస్తుతం ఆయన వయసు 82 సంవత్సరాలు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రముఖులు చంద్రమోహన్ మృతికి సంతాపం తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఇక ఆయన అంత్యక్రియలు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. 1942 మే 23న కృష్ణా జిల్లా పమిడిముక్కలలో ఆయన జన్మించారు. చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్. బాపట్లలో అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఏలూరులో పనిచేశారు. సినిమాల్లో నటించాలనే ఉత్సాహంతో మద్రాసు వెళ్లి ప్రయత్నాలు మొదలు పెట్టారు. 1966లో 'రంగులరాట్నం' చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. అప్పటి నుంచి నటుడిగా, సహాయనటుడిగా, హాస్య నటుడిగా, క్యారెక్టర్ యాక్టర్‌గా ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించి మెప్పించారు. ఆయన హీరోగా నటించిన అనేక సినిమాలు పెద్ద విజయాలను సొంతం చేసుకున్నాయి. మిగతా 3లో..

# ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తాం

- చట్టపరంగా చిక్కులు లేకుండా న్యాయం
- సామాజిక న్యాయానికి బిజెపి కట్టుబడివుంది
- 30 ఏళ్లుగా ఒకే లక్ష్యం కోసం పోరాడుతున్న వ్యక్తి
- మందకృష్ణ మాదిగను అభినందించిన ప్రధాని మోడీ
- దళిత సిఎం అంటూ మోసం చేసిన కెసిఆర్
- అంబేడ్కర్‌ను ఓడించి అవమానించిన కాంగ్రెస్
- మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ వెల్లడి



హైదరాబాద్,నవంబర్11 : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా త్వరలో ఓ కమిటీ వేస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటన చేశారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన మాదిగ విశ్వరూప సభకు హాజరైన ప్రధాని మోదీ..ఈ కీలక ప్రకటన చేశారు. వర్గీకరణ కోసం మందకృష్ణ చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు. 30ఏళ్లుగా మందకృష్ణ ఒకే లక్ష్యం కోసం పోరాడుతున్నారన్నారు. ఇంత కాలం మాటలు చెప్పి .. అమలు చేయని రాజకీయ పార్టీల తరపున తాను క్షమాపణ చెబుతున్నాన్నారు. ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. మాదిగల వర్గీకరణ కోసం త్వరలో కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టం చేశారు. మాదిగలకు అన్యాయం జరిగిందని మేం భావిస్తున్నాం. మాదిగల బిడ్డ బంగారు లక్ష్మణ్ నేతృత్వంలో నేను పనిచేశా. ఓ కార్యకర్తగా బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నా. తెలంగాణ లో మాదిగలకు జరుగుతున్న అన్యాయం కలిచివేస్తోంది. మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా నేను మీతో కలిసి పనిచేస్తా. 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్న మందకృష్ణ నిజమైన యోధుడు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు. ఎంతో ప్రేమతో ఈ సభకు నన్ను ఆహ్వానించారని మోడీ అన్నారు. స్వాతంత్య్రం వచ్చాక మిగతా 2లో..

## గులాబీ గూటికి పాల్వాయి స్రవంతి..!

- కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పే అవకాశం
- కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్న స్రవంతి



మునుగోడు,నవంబర్11: మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. దివంగత రాజ్యసభ సభ్యుడు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె, కాంగ్రెస్ కీలక నేత పాల్వాయి స్రవంతి ఆపార్టీకి రాజీనామా చేశారు. త్వరలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. ఇటీవల మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన స్రవంతి మారిన రాజకీయ పరిణామాలతో గులాబీ గూటికి చేరుతున్నట్లు వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయాలు వేగంగా మారుతున్నారు. రాత్రి రాత్రే వీరు వారు, వారు వీరు అవుతున్నారు. ఉన్న ఫలంగా పార్టీ కండువాలు మార్చేస్తున్నారు. ఇటీవలె బీజేపీ వీడి కాంగ్రెస్ చేరిన కోమటిరెడ్డి మిగతా 3లో..

## బెల్లంపల్లి,చెన్నూరుల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యలను తరిమి కొట్టాలి
- మేడిగడ్డతో కోట్లు మింగిన కెసిఆర్
- ధరణికి ముందు రైతుబంధు ఎలా ఇచ్చారో చెప్పాలి
- కాంగ్రెస్ ప్రచార సభలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపు



మంచిర్యాల,నవంబర్11 : ఇటు బెల్లంపల్లిలో, అటు చెన్నూరులో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యలను తరిమి కొట్టాలని, వారి దుర్మార్గాలకు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ విజయ భేరి యాత్రలో భాగంగా బెల్లంపల్లిలో కాంగ్రెస్ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని, 2004లోనే ఉచిత విద్యుత్ అందించింది తమ పార్టీ అన్నారు. ధరణి లేకపోతే రైతుల భూములు పోతాయని సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారంటూ మండి పడ్డారు. ధరణి వెబ్ సైట్ రాకముందు రైతు బంధు నగదు రైతుల మిగతా 2లో..

## పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు..

- రేవంత్ కామారెడ్డి పోటీపై కవిత విమర్శలు
- గోసింగి కుల ఆత్మీయ సమ్మేళనంలో కవిత



నిజామాబాద్,నవంబర్11 : పులిని చూసి నక్కలు వాతలు పెట్టుకున్నట్లే.. రేవంత్ రెడ్డితో పాటు ఈటల రాజేందర్‌కు కూడా వాతలే మిగులుతాయని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యంగ్యస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీ చేయడంపై కవిత సెటైర్లు పేల్చారు. రేటెంత రెడ్డి మా సీఎం కేసీఆర్ పైనే పోటీకి నిలుస్తారా? అంటూ ప్రశ్నించారు. వాతలు తప్ప ఫలితం ఏమీ ఉండదని, కర్ణాటకలో చక్కదనం లేదుగానీ అక్కడి సీఎం సిద్దరామయ్య కామారెడ్డికి వచ్చి మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పాలనను చూసి ఆ రాష్ట్ర ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారని ఆరోపించారు. శనివారం నిజామాబాద్‌లోని కేసీఆర్ కాలనీలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన గోసంగి కుల ఆత్మీయ సమ్మేళనంలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో గోసంగి సంఘానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ కోసం పనిచేసి గెలుపుకోసం కృషి చేయాలని వారికి కవిత సూచించారు. యాదవరాజుల కాలంలో సైనికులుగా గోసంగిలు పనిచేశారని, ఈ కులానికి ఎంతో చరిత్ర ఉందని కవిత ప్రశంసించారు. మీ సమస్యలను తాను పరిష్కరిస్తానని అన్నారు. గోసంగి ఉనికిని సంచార జాతులవారు దెబ్బతీస్తున్నారని, ఈ సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ మిగతా 2లో..

## బీఆర్ఎస్‌కు బీజేపీతో చీకటి ఒప్పందం

- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పట్ల కృతజ్ఞత చూపాలి
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తుంది
- కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్



కోదాడ,నవంబర్11 : తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పట్ల కృతజ్ఞత చూపాలని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదైనా హామీ ఇచ్చిందంటే.. తప్పక నెరవేరుస్తుందని చెప్పారు. డిసెంబర్ 9న సోనియా పుట్టిన రోజున ప్రత్యేక తెలంగాణ ప్రకటన వచ్చిందని ఈ డిసెంబర్ 9వ తేదీనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. బీఆర్ఎస్‌కు, బీజేపీతో చీకటి ఒప్పందం ఉందని.. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకె శివకుమార్ ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడం కేసీఆర్ అవినీతికి నిదర్శనమని పేర్కొన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ సభల్లో.. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు చెక్కుచెదరకుండా ఉన్నాయని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ మునిగే నావ అని.. కర్ణాటక ఉపముఖ్యమంత్రి శివకుమార్ వ్యాఖ్యానించారు. ఎన్డీఏలో చేర్చుకోవాలని కేసీఆర్ అడిగినట్లు ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారని గుర్తుచేశారు. బీఆర్ఎస్?తో బీజేపీకి చీకటి ఒప్పందం ఉందన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని చెప్పారు. రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞత చెప్పే సమయం ఆసన్నమైందని..ఈ ఉత్సాహం చూస్తుంటే ఆరునెలల క్రితం కర్ణాటకలో ఎదురైన ఫలితాలు మిగతా 3లో..

## తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ కీలక బాధ్యతలు

వివరాలు 2లో..

### ప్రజానాడి



## అధికారంలోకి వస్తే గిరిజన బంధు

- పోడు భూముల పట్టాలు ఇస్తాం
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 10 ఏళ్లు వెనక్కి
- మంత్రి హరీశ్?రావు కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,నవంబర్11: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ పదేళ్లు వెనక్కి పోతుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక గిరిజనులకు ప్రాధాన్యత పెరిగిందని తెలిపారు. 2009 మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తండాలని పంచాయతీలుగా మారుస్తామని చెప్పి.. మాట మార్చారని మండిపడ్డారు. కానీ వాళ్లకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను పంచాయతీలుగా మార్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందుకు గిరిజనులు తాగు నీరు లేకుండా ఇబ్బందులు పడ్డరోజులున్నాయని.. ఇప్పులు ప్రతి మారుమూల గ్రామానికి కూడా తాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. హస్తం నాయకులు అధికారంలో ఉన్నప్పుడు కనీసం తండాలకు రోడ్లు కూడా లేవని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం గిరిజనులకు 4 లక్షల ఎకరాల పోడు భూములు ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ కళాశాలలను నిర్మించామని తెలిపారు. వారు విదేశాల్లో చదువుకునేందుకు ఓవర్సీస్‌లో స్కాలర్‌షిప్ ద్వారా ప్రతి విద్యార్థికి రూ.20 లక్షల సహాయం అందిస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సేవలాల్, కొమురం భీం జయంతి, సమ్మక్క-సారక్క పండుగలను అధికారికంగా బడ్జెట్ కేటాయించి మరీ జరుపుతుందని చెప్పారు. కేసీఆర్? ఇచ్చిన మాట ప్రకారం తండాలను పంచాయతీలుగా చేశారు. గిరిజన బిడ్డలకు 10శాతం రిజర్వేషన్ కల్పించారు. 4లక్షల ఏకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చారు. రైతు బంధు, ఉచిత కరెంటు ఇచ్చారు. మళ్లీ అధికారంలోకి వస్తే గిరిజన బంధు, లక్ష ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇస్తామని అన్నారు. తెలంగాణలో నిర్మిస్తున్న వైద్య కళాశాలు గిరిజనులు ఎంతో సహాయపడుతున్నాయన్నారు. 2 లక్షల ర్యాంక్? వచ్చినా.. వారికి వైద్య కళాశాలలో సీట్లు వచ్చాయని తెలిపారు. ఇది వరకు 2000 వేల ర్యాంకు వచ్చినా సీటు రాని పరిస్థితులు ఉండేవని పేర్కొన్నారు. రాష్ట్రంలో గిరిజనులు వృద్ధి చెందాలని 10శాతం రిజర్వేషన్ కల్పించారు.

## భారాస పాలనకు చరమగీతం పాడాలి

- కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి
- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు

(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురినవంబర్ 11 ( ప్రజామంటలు ) :అన్యాయాలు, అక్రమాలు, దుర్వినియోగం, అవినీతికి ఆలవాలమైన కేసిఆర్ నేతృత్వం లోని భారాస పాలనకు చరమగీతం పాడి, తద్వారా ప్రజలు మెచ్చే పాలన అందించే కాంగ్రెస్ పార్టీకే ఈ ఎన్నికలలో ప్రజలు పట్టం కట్టాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. ధర్మపురి క్షేత్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన లక్ష్మణ్ కుమార్ ఎన్నికల ప్రచార సభలో రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో కేసిఆర్ పాలనపై విరుచుకుపడ్డారు. 35, 500కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం వైఎస్సార్ హయాంలో ప్రారంభం అయితే డిజైన్ మార్చి లక్ష కోట్లతో కాళేశ్వరం పేరుతో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, ఇందులో అవినీతికి సాక్ష్యంగా మెడిగడ్డ వద్ద బ్యారేజి కుంగిపోయిన విషయం గుర్తు చేశారు. లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు పునాది సరిగా తీయకనే కడతారా అని ప్రశ్నించారు. భూమి గట్టి దరి తగిలే వరకు తీయకనే ఇసుకలో నిర్మించేందుకు ఇవి పిత్తగూళ్లు కాదుకదా అన్నారు. కేసిఆర్ అవినీతికి మేదిగడ్డ బలి అయిందని, పాలకులు తీసుకున్న కమిషన్లను కక్కించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ మిగతా 3లో..



## భారతీయ జనతా పార్టీకి మరో షాక్?

### కాంగ్రెస్ గూటికి చేరనున్న విజయశాంతి!



హైదరాబాద్,నవంబర్11 : రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి మరో షాక్ తగలనుంది. ఇప్పటికే పార్టీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్? రెడ్డి, ఏనుగు రవీందర్?రెడ్డి తదితరులు కాంగ్రెస్ గూటికి చేరగా.. త్వరలోనే విజయశాంతి ఆ లిస్టులోకి చేరనున్నారు. నేడో, రేపో హస్తం తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ మేరకు పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి వెల్లడించారు. 'విజయశాంతి కాంగ్రెస్‌లోకి వస్తారు. నేడో, రేపో పార్టీలో చేరతారు' అని స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన మల్లు రవి.. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణ జరుగుతుందని పేర్కొన్నారు. సినీ నటి విజయశాంతి లాంటి వారంతా కాంగ్రెస్‌లోకి వస్తున్నారని తెలిపారు. కంటోన్మెంట్‌లో గద్దర్ కుమార్తె వెన్నెలను గెలిపించడానికి పార్టీ నాయకులు కలిసికట్టుగా పని చేస్తున్నారని వెల్లడించారు. ఈ నెల 30న జరిగే ఓట్ల యుద్ధంలో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించడానికి ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు.

## హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్, నవంబర్ 11 : హైదరాబాద్ లోని రాజేంద్రనగర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సన్‌సిటీ వద్ద క్రాకర్స్ దుకాణంలో మంటలు చెలరేగాయి. దీంతో పక్కనే ఉన్న దుర్గా భవాని ఫుడ్‌జోన్‌కూ మంటలు వ్యాపించడంతో అందులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో మరో మూడు దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. కాగా, ఒక్కసారిగా భారీ శబ్ధం రావడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. మంటలు భారీగా ఎగసి పడటంతో జనాలు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. నాలుగు ÷ర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రమాద సమయంలో దుకాణాల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## జనసేనకు షాకిచ్చిన ఎలక్షన్ కమిషన్

హైదరాబాద్, నవంబర్ 11 : జనసేన పార్టీకి ఎలక్షన్ కమిషన్ షాక్ ఇచ్చింది. తెలంగాణ ఎన్నికల బరిలో నిలిచిన ఆ పార్టీకి గ్లాస్ గుర్తును కేటాయించలేదు. ఆ సింబల్ ను రిజర్వ్‌లో పెట్ట డంతో జనసేన అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో జనసేన పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. పార్టీ బలం ఉన్న 8 స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలిపింది. అభ్యర్థులంతా గ్లాస్ గుర్తుతో ప్రచారం షురూ చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో పవన్ కల్యాణ్ పార్టీ ఏం చేస్తుందనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నసేనకు తెలంగాణ రా ష్ట్రంలో గుర్తింపు లేకపోవడంతోనే సింబల్ ప్రాబ్లమ్ తలెత్తింది. జనసేన రాష్ట్రంలో కేవలం రిజిస్టర్డ్ పార్టీయే. గుర్తింపు పొందిన పార్టీ కావాలంటే గత ఎన్నికల్లో పోటీ చేయడంతో పాటు పోలైన ఓట్లలో నిర్ణీత శాతం ఓట్లు పొందాల్సి ఉంటుంది. నిబంధనలకు తగిన ఓట్ల శాతం పొందని కారణం గానే ఆ పార్టీకి గుర్తు దక్కలేదు. గ్లాస్ గుర్తు జనసేనకు దక్కని పరిస్థితిలో ఆ పార్టీ అభ్యర్థులను స్వతం త్రులుగా పరిగణిస్తారని చర్చ జరుగుతోంది. దీంతో జనసేన అభ్యర్థులకు ఒక్కొక్కరికి ఒక్కో గుర్తు కేటాయిస్తారా? తాత్కాలికంగా 8 మంది ఒకటే కోరుకుంటారా? అనేది తేలాల్సి ఉంది.

## కార్తిక మాసం వేళ శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు




హైదరాబాద్, నవంబర్ 11 : పవిత్ర కార్తిక మాసాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రా ల్లోని పుణ్యక్షేత్రాలకు భక్తుల సౌలభ్యం కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎ.శ్రీధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదలో అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్ల కోటలలోని పంచారామ క్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేశారు. ప్రతి ఆది వారం, పౌర్ణమి ముందు రోజు సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటాయి. టిక్కెట్ ఛార్జీలు రాజధాని రూ.4 వేలు, సూపర్‌లగ్జరీ రూ.3200. దర్శనం, వసతి కోసం రూ.550 అదనంగా చెల్లించాల్సిఉంటుంది.ఇకతెలంగాణలో వేములవాడ, కాళేశ్వరం, రామప్పగుడి, వెయ్యి స్తంభా ల గుడి, పాలకుర్తి తదితర దక్కన్ పంచశైవ క్షేత్రాలకు బస్సులు నడుపుతున్నారు. ప్రతి ఆది వారం, కార్తిక పౌర్ణమి ముందురోజు మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి బయలు దేరి దర్శనం అనంతరం సోమవారం రాత్రికి నగరానికి చేరుకుంటాయి. టిక్కెట్ ఛార్జీలు రాజధాని రూ.2400, సూపర్‌లగ్జరీ రూ.1900, ఎక్స్‌ప్రెస్ రూ.1500గా నిర్ణయించారు.

## ఆలోచించి ఓటేయండి

### డబ్బులు తీసుకుంటే మోసపోతారు

### గజ్వేల్ ప్రచారంలో మాజీ ఐఎఎస్ ఆకుల మురళి

గజ్వేల్,నవంబర్11 : అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాయని.. ఆ పార్టీలకు ఓటెయొద్దని.. ఓటర్లు డబ్బులు తీసుకోకుండా కుల మతాలకు అతీతంగా ఓటు వేయాలని మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి అన్నారు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ లో నిర్వహించిన చైతన్య బస్సుయాత్రలో ఆకునూరి మురళి మాట్లాడుతూ... తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలో అధ్వాన్న పాలన సాగుతోందని.. ప్రజలకు న్యాయం చేయలేదని.. వాళ్ల కుటుంబ సభ్యుల కుమాత్రం పదవులు కట్టబెట్టాడని విమర్శించారు. సీఎం కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలేనని అన్నారు. గజ్వేల్ నియోజకం అభివృద్ధి చెందలేదని.. 80 శాతం ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇంట్లు అందలేదని ఆరోపించారు. మేడిగడ్డ అన్నారు బ్యారేజీలు ఇంకా పూర్తికాలేదని.. అవి పూర్తి కావాలంటే 52వేల కోట్లు కావాలని అన్నారు. మరోవైపు బీజేపీని కూడా నమ్మే పరిస్థితి లేదని.. లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి.. ప్రభుత్వ ఉద్యోగాల కోటా తగ్గించారని విమర్శించారు. ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టిస్తామని చెప్పి మోదీ ప్రజలను మోసం చేశారని అన్నారు. మోదీ తన దోస్తులకు 16 లక్షల కోట్ల రుణమాఫీ చేశారని ఆకునూరి మురళి ఆరోపించారు. బీజేపీ, బీఆర్ ఎస్ రెండూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశాయని.. ఆ పార్టీలకు ఓటెయొద్దని ఆకునూరి మురళి కోరారు.
ఇదిగో నీ అఫిడవిట్. నీ భూమి రికార్డుల్లోనే గుంట భూమిని

## ఎక్కువగా చూపింది. మరి ఇప్పుడేమంటావ్ : బీజేపీ నేత బండి సంజయ్

కరీంనగర్,నవంబర్11 : ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బీజేపీ నేత బండి సంజయ్ మరోసారి విరుచుకుపడ్డారు. ధరణి పోర్టల్‌పై మాట్లాడుతూ "ధరణి తప్పుల తడకని నువ్వే చెప్పుకున్నవ్ కదా. కేసీఆర్....ఇదిగో నీ అఫిడవిట్. నీ భూమి రికార్డుల్లోనే గుంట భూమిని ఎక్కువగా చూపింది. మరి ఇప్పుడేమంటావ్.. నువ్వే పెద్ద సన్నాసివని ఒప్పుకుంటావా. ధరణి పోర్టల్ రైతులను అరిగోస పెడుతుందని అంగీకరిస్తావా" అని ప్రశ్నించారు. తానతే సీఎం అవుతానని చెప్పనని తెలిపారు. ఎమ్మెల్యేల అభిప్రాయాల మేరకు పార్టీ అధిష్టానమే సీఎం అభ్యర్థిని ప్రకటిస్తుందని.. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తి సీఎం కావడం తథ్యం అని స్పష్టం చేశారు. హైకమాండ్ ఇదే విషయాన్ని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో ఇమేజ్ లేనేలేదన్నారు. బీఆర్ఎస్‌ను ఓడగొట్టేది బీజేపీయే అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు కేసీఆర్ డబ్బు సంచులు పంపుతున్నారని బండి సంజయ్ ఆరోపించారు.

## మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావడం ఖాయం

మహబుబాబాద్,నవంబర్11 : అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా నిలిపిన కేసీఆర్ రానున్న ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత జోస్యం చెప్పారు. కురవిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 21వ తేదీన కురవిలో సీఎం కేసీఆర్ సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. గిరిజనులకు ప్రత్యేక గ్రామపంచాతీలను ఏర్పాటు చేసిన కేసీఆర్, ఎంతో మంది గిరిజనులు సర్పంచులు, ప్రజాప్రతినిధులుగా అయ్యేందుకు అవకాశం కల్పించారన్నారు. ఈనెల 11న హైదరాబాద్ శామీర్‌పేటలో రాష్ట్రస్థాయి గిరిజన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని, గిరిజనులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. రైతులకు ఉచిత విద్యుత్‌తో పాటు రైతుబీమా, పెట్టుబడి సాయం అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చాక తెల్లరేషన్‌కార్డు కలిగివున్న 93 లక్షల మందికి ఇన్సురెన్స్ సౌకర్యం కల్పిస్తుందన్నారు.

# సమాజాంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాం

- ఎన్నో ఛీత్కారాలు ఎదుర్కొన్నాం
- మోడీ సభలో మంద కృష్ణ మాదిగ భావోద్వేగం
- ఓదార్చి అనునయించిన ప్రధాని మోడీ



హైదరాబాద్,నవంబర్11 : మాదిగల్ని సమాజంలో మనుషులుగా చూడలేదని, తాము ఎదురైతే దూరం దూరం వెళ్లేవారంటూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సంచలన వ్యాఖ్యలు చేశారు. పశువుల కంటే హీనంగా సమాజం తమను చూసిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన మాదిగల తరఫున మాదిగల విశ్వరూప సభకు హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తాము ఊహించని కల అన్నారు. సమాజంలో తమను హీనంగా చూసిన రోజు నుంచి, మనల్ని గుర్తించి, మన సమస్యల్ని తెలుసుకునేందుకు దేశానికి పెద్దన్న అయిన ప్రధాని మోదీ వచ్చారంటూ భావోద్వేగానికి లోనయ్యారు. మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. 'తమ సామాజిక వర్గానికి ధైర్యం చెప్పిన నేత ప్రధాని మోదీ. దశాబ్దాలుగా మమ్మల్ని హీనంగా చూశారు. మాదిగలకు పెద్దన్నగా మోదీ మాకోసం వచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లా మాటలు చెప్పే పార్టీ బీజేపీ కాదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ల సామాజిక న్యాయం కేవలం ఉపన్యాసాలకు పరిమితమైంది. బీసీని సీఎం చేస్తానని చెప్పిన దమ్మున్న నేత మోదీ. అంబేద్కర్ స్ఫూర్తితో దేశానికి సామాజిక న్యాయం చేస్తున్న వ్యక్తి ప్రధాని మోదీ. పేద కుటుంబం నుంచి వచ్చిన బీసీ వ్యక్తి దేశానికి ప్రధాని అయ్యారు. ప్రపంచ దేశాలలో ప్రభావం చూపుతున్న నేతగా ఎదిగారు. తెలంగాణ గడ్డమీద సైతం బీసీ బిడ్డను సీఎం చేస్తానని మీరు చేసిన ప్రకటన మాకు ఎంతో ధైర్యాన్నిచ్చారు. సామాజిక న్యాయం అనే అజెండా లేకపోతే ప్రధాని మోదీ మా మీటింగ్ కు వచ్చే వారు కాదు. బీసీల కంటే అట్టడుగున ఉన్న దళితుల్ని రాష్ట్రపతిని చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక గిరిజనుల్ని సైతం రాష్ట్రపతి చేశారు. కాంగ్రెస్ హయాంలో ఇలాంటివి జరగలేదు. కేసీఆర్ కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన వారిలో నేను ఒకడిని. కానీ కేసీఆర్ ప్రభుత్వంలో 18 మంది మంత్రులుంటే ఒక్క మాదిగ మంత్రి లేరు. 10 మంది మాదిగ ఎమ్మెల్యేలు ఉంటే ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదు. వెలమ సామాజికవర్గం ఒక్కశాతం కూడా లేకున్నా కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, హరీష్ రావు ఇలా ఎంతో మంది మంత్రులయ్యారు. రెడ్లలో ఏడుగురు మంత్రులయ్యారు. కానీ మాదిగలకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదు' అని పలు కీలకాంశాలు ప్రస్తావించారు. మహాసభ వేదికపై మందకృష్ణ మాదిగ కంటతడి పెట్టారు. మందకృష్ణ మాదిగను ప్రధాని మోదీ భుజం తట్టి ఓదార్చారు. విశ్వరూప మహాసభకు వచ్చిన మోదీకి మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. 'ఈ సభకు ప్రధాని మోదీ వస్తారని మేం ఊహించలేదు. ఈ సమాజం మమ్మల్ని మనుషులుగా చూడలేదు. ఈ సమాజం మమ్మల్ని పశువుల కంటే హీనంగా చూసింది.' మందకృష్ణ అన్నారు.

## హైదరాబాద్‌లో డబుల్ చక్కర్లు .. ఉచిత ప్రయాణం



హైదరాబాద్, నవంబర్ 11 : హైదరాబాద్ రోడ్ల మీద మళ్లీ డబుల్ డెక్కర్ బస్సులు దర్శనమిస్తున్నాయి. కొద్ది రోజులుగా హుస్సేన్‌సాగర్ చుట్టూ మూడు ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బ స్సులు పరుగులు తీస్తున్నాయి. సందర్శకులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఈ బ స్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. గతేడాది ఫిబ్రవరిలో హెచ్ఎండీఏ ఎంతో ప్రతిష్టాత్మకం గా ఈ బస్సులను కొనుగోలు చేసింది. ఒక్కో బస్సు రూ.2.5 కోట్ల చొప్పున 3 బస్సులను ప్రవేశపె ట్టారు. కానీ చాలాకాలం వరకు ఈ బస్సులు పార్కింగ్‌కే పరిమితమయ్యాయి. నగరంలో వీటిని అం దుబాటులోకి తెచ్చేందుకు పలు దఫాలుగా సర్వేలు నిర్వహిం చినప్ప టికీ ఇప్పటి వరకు రూట్‌లను ఖరారు చేయలేదు. దీంతో పార్కింగ్‌కే పరిమితమైన ఈ బస్సులను ప్రస్తుతం సాగర్ చుట్టూ తిప్పుతున్నారు. సెక్రటేరియల్, అంబేద్కర్ విగ్రహం, అమరుల స్మారకం ఏర్పాటు తర్వా త నెక్లెస్ రోడ్డుకు వచ్చే సందర్శకుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. నగరవాసులే కాకుండా వివిధ రా ష్ట్రాలకు చెందిన పర్యాటకులు, విదేశీ పర్యాటకులు సైతం నెక్లెస్ రోడ్డు, ట్యాంక్‌బండ్, పరిసరాలను సందర్శిం చేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో సాగర్ చుట్టూ ఉన్న అన్ని ప్రాం తాలను సందర్శించేందుకు ఈ డబుల్ డెక్కర్ బస్సులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయి.ప్రస్తుతం సాగర్ చుట్టూ మూడు బస్సులు కూడా తిరుగుతున్నాయి. సంజీవయ్యపార్కు, థ్రిల్‌సిటీ, లేక్‌ఫ్రంట్ పార్కు, జలవిహార్, నీరాకేఫ్, పీపుల్స్‌లాజా, ఇందిరాగాంధీ, పీవీల విగ్రహాలు, అంబే ద్కర్ 125 అడుగుల విగ్రహం తదితర ప్రాంతాలను సందర్శించిన అనంతరం సెక్రటేరియట్‌కు వెళ్లవచ్చు. అక్కడి బస్సు దిగి కొద్ది సేపు అమరుల స్మారకాన్ని సందర్శించి తిరిగి బస్సుల్లోనే ట్యాంక్‌బండ్ వైపు వెళ్లవచ్చు. అనంతరం ఈ డబుల్ డెక్కర్ బస్సులు ట్యాంక్‌బండ్ మీదుగా తిరిగి సంజీవయ్య పార్కు వరకు చేరుకొంటాయి. బస్సు మొదటి అంతస్తులో కూర్చొని ఈ రూట్‌లో ప్రయాణం చేయడం గొప్ప అనుభూతినిస్తుంది. ప్రతి రతి రోజు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు డబుల్ డెక్కర్ బస్సుల్లో సాగర్ చుట్టూ విహరించవచ్చు. సాయంత్రం 5 గంటల నుంచే ఎక్కువ మంది ప్రయాణికులు డబుల్ డెక్కర్ సేవలను వినియోగించు కుంటున్నట్లు నిర్వా హకులు తెలిపారు. మరోవైపు శని, ఆదివారాలు, ఇతర సెలవు రోజుల్లోనూ డబుల్ డెక్కర్‌లకు డిమాండ్ కనిపిస్తోంది.

## దీపావళి పండగతో ఆనందం వెల్లివిరియాలి

### శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్లు..ముఖ్యమంత్రులు

హైదరాబాద్,నవంబర్11 : దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ తెలుగు రాష్ట్రాల గవర్నర్లు తమిళ సై, నజీబ్, ముఖ్య మం త్రులు కేసీఆర్ , జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరి ఇళ్లలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లి విరియాలని అన్నారు. జాగ్రత్తలు తీసుకుంటూ బాణాసంచా కాల్చా లని, కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని సీఎం కేసీఆర్ తెలిపారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగకు హిందూ సంస్కృతి, సంప్రదాయంలో విశేష ప్రాశస్త్యం ఉందని అన్నారు. 'దీపాల వెలుగులు మనలో అజ్ఞానాన్ని తొలగించి చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయి. జీవితం పట్ల స్పష్టతతో ఉంటే ప్రతి రోజూ పండుగే అవుతుంది. మనం పయనించే ప్రగతి పథంలో అడగడుగునా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.' అని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, నిబంధనలు పాటిస్తూ, జాగ్రత్తగా కుటుంబ సభ్యులతో కలిసి బాణాసంచా కాల్చాలని దీపాల పండుగను ఉత్సాహంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి కృపా కటాక్షాలు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖ సంపదలు కలగాలని ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరియాలని, దీపాల పండుగతో ఆనందం నిండాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 'దీపావళి అంటనే కాంతి, వెలుగు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయాలకు ప్రతీక. ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలి. అందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలి. ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని కోరుకుంటున్నా.' అంటూ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు మంత్రి హరీష్ రావు దీపావళి పర్వదినం సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చీకటిని పారద్రోలి వెలుగునిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినాన్ని వేడుకగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, చిన్నపిల్లలు కాకరొత్తులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆ లక్ష్మీ నారాయణుని అనుగ్రహముతో అందరికి శుభం చేకూరాలని, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని మంత్రి హరీశ్ తెలిపారు.

## ఎన్నికల ప్రచారంలో మద్యం కిక్కు

- ఎన్నికల ప్రచారంలో మద్యం కిక్కు
- అక్రమ మద్యం రవాణాపై అధికారుల నజర్
- ఫిర్యాదుల ఆధారంగా ఎక్కడిక్కడే పట్టివేత

నిజామాబాద్,నవంబర్11 : ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేటితో ముగియనుండటంతో పార్టీల ప్రచారం పర్వం వేడెక్కనుంది. ఇందులో మద్యం పంపిణీ పాత్ర ప్రధానం కావడంతో దీనిని ఎక్కడికక్కడ అడ్డుకునేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లాలో లభించే మద్యం నాణ్యత, అక్రమ నకిలీ మద్యం తరలింపు, నిల్వపై అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. ఇందుకోసం అధికారులు ప్రత్యేక యాప్, టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వాటిలో ముఖ్యమైనది మద్యం. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు పెద్ద ఎత్తున మద్యం పంపిణీ చేసే అవకాశం ఉంది. గోవా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో మద్యం తక్కువ ధరకు దొరుకుతుండటంతో అక్కడ కొనుగోలు చేసిన మద్యం కొందరు రాష్ట్రానికి తీసుకొచ్చే అవకాశం ఉంది. సరిహద్దుల్లోని చెక్ పోస్టుల వద్ద తనిఖీల్లో ఇతర రాష్ట్రాల మద్యం పట్టుబడు తోంది. ఇదేసమయంలో పోటీ చేసే అభ్యర్థులు పెద్ద మొత్తం లో మద్యం నిల్వ చేసేందుకు వెనకాడటం లేదు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని ప్రధాన పార్టీల అభ్యర్థులు మద్యం దుకాణాదారులకు రూ.కోట్ల విలువైన మద్యం సరఫరా కోసం ముందస్తుగా డబ్బులు చెల్లించినట్లు సమాచారం. డిపోల నుంచి మద్యం నేరుగా వారు సూచించిన చోటుకు చేరవేసేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. దీనికి తోడు ఈ నెలాఖరుతో మద్యం దుకాణాల టెండర్లు ముగియ నున్నాయి. కొత్తగా దుకాణాలు దక్కని కొందరు లైసెన్సుదారులు ఈ ఎన్నికల్లోకల్తీమద్యం పారించేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. ఎన్నికల నేపథ్యంలో ఎక్కడపడితే అక్కడ మద్యం, నాటు సారా పట్టుబడుతోంది. ఈ నేపథ్యంలో అక్రమ మద్యం, నిల్వ, సరఫరా తదితర విషయాలపై దృష్టి సారించారు. ఇది హైదరా బాద్‌లోని ఆబ్కారీ శాఖ కార్యాలయం కేంద్రంగా పనిచేస్తుంది. ఫిర్యాదు లకు అనుగుణంగా స్థానిక అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేస్తా రు. ఎన్నికల నియమావళి అమలు నేపథ్యంలో ప్రజల సౌలభ్యం కోసం ఆబ్కారీ శాఖ 'వెరిట్' యాప్, టోల్‌ఫ్రీ నంబరు వంటి ప్రత్యేక కార్య చరణ అమలు చేస్తోంది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసేందుకు, కల్తీ మద్యం, మద్యం సంబంధిత నేరాల అదుపుతో అవాం ఛనీయ ఘటనలు నివారించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటు న్నారు. కల్తీ మద్యం నివారించేందుకు అధికారులు తనిఖీలు కొనసాగిస్తు న్నారు. సాధారణ మద్యం దుకాణాల్లో, నిబంధనలకు విరుద్ధంగా కొన సాగే గొలుసు దుకాణాల్లో లభించే మద్యం నాణ్యతను పరిశీలిస్తున్నారు.

## పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు..

(మొదటిపేజీ తరువాయి)

వేస్తామని కవిత స్పష్టం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. దేశంలోనే ఆడ బిడ్డలకు బీడీ పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని చెప్పారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీడీ పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్‌తో పాటు ఉచితంగా బస్ పాస్, 104 డయాలసిస్ కేంద్రాలు అందుబాటులోకి తెచ్చినట్లు కవిత తెలిపారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలందరికీ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కవిత స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో ఆలోచించుకుని ప్రజలు ఓటేయాలని సూచించారు. ఇంతకుముందు ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉంది అనేది గుర్తుంచుకోవాలని కోరారు. మూడు గంటల కరెంట్ చాలదా? అంటూ రైతులను అవమానించిన రేవంత్ రెడ్డికి కొడంగల్, కామారెడ్డిలో ఓటమి తప్పదని కవిత జోస్యం చెప్పారు. కామారెడ్డిలో ఖాళీ కుర్చీలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడారని, తెలంగాణలో పిక్ వేవ్ ఒక్కటే ఉందన్నారు. తప్పుడు సర్వేలతో కాంగ్రెస్ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటుందని, అంతమాత్రాన అధికారంలోకి రారని అన్నారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని కవిత ఎద్దేవా చేశారు. గతంలోని కాంగ్రెస్ భయానక పాలనను ప్రజలకు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్‌కు రైతులు మద్దతిచ్చే అవకాశాలు లేవని, అన్ని వర్గాలు బీఆర్ఎస్ వైపే ఉన్నాయని చెప్పుకొచ్చారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సిద్ధరామయ్య మోసం చేశారని, కేసీఆర్ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తారని కవిత తెలిపారు. బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించాలని కోరారు.

## చంద్రమోహన్ మృతిపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం



హైదరాబాద్,నవంబర్11 :ప్రముఖ నటుడు చంద్రమోహన్ మృతిపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రమోహన్ దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరించారని.. ఆయన మృతి తెలుగు చలన చిత్ర పరిశ్రమకు తీరనిలోట న్నారు. ఆయన స్ఫూర్తితో ఎందరో నటీనటులుగా ఎదిగారని చెప్పారు. తెలుగు, ఇతర భాషల్లో లక్షలాదిమంది అభిమానాన్ని సొంతం చేసుకున్నారని తెలిపారు. ప్రముఖ నటులు చంద్రమోహన్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన హైదరాబాద్ అపోలో దవా ఖానలో శనివారం ఉదయం 9.45 గంట లకు తుదిశ్వాస విడిచారు. ఆయన అంత్య క్రియలు సోమవారం నిర్వహించనున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్‌కి ఎదురుదెబ్బ

చండూరు,నవంబర్11 : నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కుమార్తె, ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇవ్వకపోగా, ప్రస్తుత అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి తనకు తగిన గుర్తింపు ఇవ్వడంలేదని తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. శుక్రవారం జరిగిన రాజగోపాల్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సైతం ఆమె దూరంగా ఉన్నారు. ఈ క్రమంలో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ అధిష్ఠానానికి లేఖ పంపించారు. నేడో రేపో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది.

## ఆల్టనేటివ్ లేని నటుడు చంద్రమోహన్ : ఆర్.నారాయణ మూర్తి



హైదరాబాద్,నవంబర్11 : ప్రముఖ నటుడు చంద్రమోహన్ మృతిపట్ల నటుడు ఆర్.నారాయణ మూర్తి సంతాపం తెలిపారు. ఆల్టనేటివ్ లేని నటుడు చంద్రమోహన్ అని కొనియాడారు. ఎన్నో సినిమాల్లో నట ప్రావీణ్యం చూపారని తెలిపారు. కె.విశ్వ నాథ్‌కు లభించిన గ్రేట్ హీరో చంద్రమోహన్ అని అన్నారు. ఆల్ రౌండర్‌గా ఎంతోమ ందికి స్ఫూర్తి నిచ్చారని చెప్పారు. వారి పక్కన ఏ హీరోయిన్ నటించానా టాప్ స్థాయికి ఎదిగారన్నారు. నిర్మాతల స్థితిని బట్టి పారితోషకం తీసుకునేవారని గుర్తుచేశారు. తన ప్రయత్నాలను వారు ఇప్పుడు ప్రోత్సహించేవారని అన్నారు. శోభన్‌బాబు అడుగుజాడుల్లో నడుస్తూ.. డబ్బు జాగ్రత్త చేశారని.. అనేకమందికి మార్గదర్శకుడు అయ్యారని ఆర్.నారాయణ మూర్తి చెప్పుకొచ్చారు.

# తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ కీలక బాధ్యతలు

## • ప్రచార కన్వీనర్‌గా నియామకం



**హైదరాబాద్,నవంబర్11 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింత పండు నవీన్‌కు.. పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలను కట్టబెట్టింది. దీంతో కాంగ్రెస్ పార్టీకి ప్రచారంలో నవీన్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. మొదట తన సొంత పార్టీ తరపున మేడ్చల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించిన మల్లన్న.. తన పార్టీ లీగల్ వ్యవహారాలు కొలిక్కి రాకపోవటంతో.. కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని భావించారు. కానీ.. కాంగ్రెస్ నాయకత్వం జరిపిన చర్చల తర్వాత.. పార్టీలో అధికారికంగా చేరటమే కాకుండా.. ఆ పార్టీని గెలిపించే బాధ్యతలను కూడా తన భుజాలకు ఎత్తుకున్నారు తీన్మార్ మల్లన్న. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీపై.. కేసీఆర్ కుటుంబంలో తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించే మల్లన్నకు సోషల్ మీడియా వేదికగా మంచి ఫాలో యింగ్ ఉన్న విషయం తెలిసిందే. దీంతో.. ఆయన మాటలకు, ప్రభుత్వాన్ని నిలదీసే విధానాన్ని ఈ ఎన్నికల్లో వాడుకునేందుకు కాంగ్రెస్ పెద్ద ఎ÷-లానే వేసింది. అయితే.. ప్రచార కమిటీ ఛైర్మన్‌గా ఉన్న మధుయాష్కీ గౌడ్.. ఎల్బీనగర్ బరిలో ఉండటంతో.. క్యాంపెయినింగ్‌కు సంబంధించిన వ్యవహారాలను ఇప్పుడు మల్లన్న చూసుకోనున్నాడు. ఇప్పటికే రేవంత్ రెడ్డి మాటల తూటలతో ప్రత్యర్థులను బహిరంగ సభలలో నిలదీస్తుండగా.. ఆయనకు మల్లన్న తోడవటంతో కాంగ్రెస్ ప్రచారం మరో స్థాయికి చేరనుదని శ్రేణులు భావిస్తు న్నాయి. కన్వీనర్‌గా నియమిస్తూ వెల్లడించిన ఆదేశాలు తక్షణ మే అమల్లోకి వస్తాయని పేర్కొనగా.. ప్రచారానికి సంబం ధించిన షెడ్యూల్, ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. నామినే షన్లకు రేపు ఒక్కరోజే సమయం ఉండటంతో.. ఆ పర్వం పూర్తయిన వెంటనే ప్రచార ప్రక్రియను వేగవంతం చేసేలా ఎలాన్ చేయనున్నారు. ఇప్పటికే రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ ఈ నెల 15 తర్వాత తెలంగాణపై ప్రత్యేక ఫోకస్ పెట్టి ప్రచారం చేయనున్న నేపథ్యంలో.. అటు అభ్యర్థులు, శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ప్రచారా కార్యక్రమాలను ఖరాలు చేయనున్నారు. మరోవైపు.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కొడంగల్, కామారెడ్డి స్థానాల్లో పోటీ చేస్తుండగా.. ఆ రెండింటిపై దృష్టి పెడుతూనే మిగితా అభ్యర్థుల ప్రచారానికి కూడా హాజరవుతున్నారు. ఇక.. తీన్మార్ మల్లన్న కూడా తోడవటంతో ఆయా సభల్లో.. మల్లన్నను కూడా గట్టిగా వాడనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే.. ప్రభుత్వ వైఫల్యాలు, కేసీఆర్ కుటుంబ పాలనను తీవ్ర స్థాయిలో ఎండగడుతూ.. సోషల్ మీడియా వేదికగా తనదైన శైలిలో ముందుకెళ్తోన్న మల్లన్న.. ఇప్పుడు కూడా సర్కార్ వ్యతిరేక వర్గాన్ని కాంగ్రెస్ వైపు తిప్పుకునేందుకు వ్యూహాన్ని అమలు చేయనున్నట్టు తెలుస్తోంది. ఇటు ప్రత్యక్షంగానూ, అటు పరోక్షంగానూ ప్రచారంలో తనదైన శైలిలో స్టాటజ్రీలతో.. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కృషి చేయనున్నట్టు తెలు స్తోంది. అయితే.. కేసీఆర్ తిట్టటంలో రేవంత్ రెడ్డి తర్వాత మళ్లీ తీన్మార్ మల్లన్నే అన్నట్టుగా ఆయన విమర్శలు చేస్తుం డగా.. ఇప్పుడు ఇద్దరు కలిసి ప్రచార బరిలోకి దిగితే.. ప్రత్యర్థు లకు చింతపండే అంటూ హస్తం శ్రేణులు ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వాన్నే ఆశీర్వదించాలి : మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,నవంబర్11 :** ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్నే ఆశీర్వదిస్తారని మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో పార్ట్‌నర్స్ ఇన్ ప్రోగ్రెస్ ప్రోగ్రామ్‌లో మంత్రి పాల్గొన్నారు. జేఆర్‌సీ వద్ద జరిగిన ఈ కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ.. హైదరా బాద్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం గణనీయంగా అభివృద్ధి చేసిందన్నారు. మౌలిక సదుపా యాల కల్పనలోమంచి పురోగతిసాధించామని చెప్పారు. తాము చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందే కనిపిస్తోందన్నారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని మంత్రి చెప్పారు. ఈ మహానగరానికి చారిత్రకంగా గొప్ప పేరుందని అన్నారు. పాత హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హైద రా బాద్ ఎంతో అభివృద్ధి చెందినదని నటుడు రజినీకాంత్ పొగిడిన విషయాన్ని మంత్రి గుర్తుచే శారు. అభివృద్ధిలో హైదరాబాద్ న్యూయార్క్‌తో పోటీ పడుతోందని అన్నారు. గత పదేళ్లలో నగరంలో 36 ఫ్లైవోర్లు నిర్మించామని, 39 చెరువులను నవీకరించామని మంత్రి చెప్పారు. మిషన్ భగీరథ కార్యక్రమంతో హైదరాబాద్‌లో తాగునీటి సమస్య లేకుండా చేశామని తెలిపారు. అదేవిధంగా దేశంలో నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్, తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని గుర్తుచేశారు.

# సందీష్ భాటియాతో తెలంగాణ మంత్రి కేటీఆర్‌తో ఇంటర్వ్యూ

**హైదరాబాద్,నవంబర్11 :**యూట్యూబ్‌లో పోలిటికల్ ఇంటర్వ్యూలు చూసేవారికి పరిచయం అక్కర్లేని పేరు సందీష్ భాటియా. అన్‌ఫిల్టర్డ్ బై సందీష్ అంటూ చేసే ఇతని ఇంటర్వ్యూలకు ఆన్‌లైన్‌లోనే కాదు బయట కూడా కోట్లమంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇప్పటివరకు ఎంతోమంది గొప్ప గొప్ప రాజకీయ నాయకులని సందీష్ ఇంటర్వ్యూ చేశాడు. ఇక ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ అంశాలను స్టోరీగా తీసుకుని సందీష్ చేసే ఇంటర్వ్యూలు ఇప్పుడున్న యువతకు బాగా నచ్చుతాయి. అయితే ఇదంత మీకు ఎందుకు చెబుతున్నా అనుకుంటున్నారా.! విషయం ఉందండి. సందీష్ భాటియా తాజాగా తెలంగాణ మంత్రి కేటీఆర్‌తో ఇంటర్వ్యూ నిర్వహించాడు. ఇందుకు సంబంధించిన ప్రోమో విడుదల కాగా.. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఇక ఈ ప్రోమోలో ఇండియాలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఎలా ఎదిగింది. ప్రస్తుత తెలంగాణ రాజకీయాలు, మతం గురించి కేటీఆర్ ఆలోచన, కేటీఆర్ ఇంత ఫిట్‌గా ఎలా ఉంటున్నాడు. అనే టాపిక్‌లు ఈ ఇంటర్వ్యూలో వచ్చినట్లు తెలుస్తుంది. ఇక మామూలుగానే సందీష్ వీడియోలు హ్యూమర్‌తో నిండి ఉంటాయి. ఇక సందీష్‌కి కేటీఆర్ లాంటి గ్రేట్ లీడర్ తోడవడంతో ఇంటర్వ్యూ ఎలా ఉంటుందని తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# తెలుగు చిత్రపరిశ్రమలో మరో విషాదం

(మొదటిపేజీ తరువాయి)



మొత్తం 932కిపైగా చిత్రాల్లో నటించారు. హీరోగా సుమారు 175 సినిమాలకు పైగా చేశారు. ప్రధానంగా కామెడీ పాత్రల ద్వారానే ఆయన విశేష ప్రేక్షకాదరణ పొందారు. ఆయన నటనకు గానూ రెండు ఫిల్మ్‌ఫేర్, ఆరు నంది అవార్డులు వరించాయి. పదహారేళ్ల వయసు.. సిరి సిరి మువ్వ లాంటి చిత్రాలో చంద్రమోహన్ తన నటనతో ఆకట్టుకున్నాడు. తెలుగు చిత్రపరిశ్రమలో తనదైన హావభావాలతో ఓ తరం ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. 1978లో రిలీజైన పదహారేళ్ల వయసు చిత్రం అప్పట్లో ఓ కొత్త ట్రెండ్ సెట్ చేసింది. శ్రీదేవి, మోహన్‌బాబుతో కలిసి చంద్రమోహన్ నటించారు. రాఘవేంద్రరావు డైరెక్షన్ లో వచ్చిన ఆ చిత్రం భారీ విజయం సాధించడమే గాకుండా ప్రేక్షకులు విశేషంగా ఆదరించారు. చక్రవర్తి అందించిన మ్యూజిక్ ఓ పెద్ద హిట్. కట్టు కథలు చెప్పి నేను కవ్విస్తే, నవ్విస్తే.. బంగారు బాలపిచ్చుక నవ్వాలి పకాపకా.. మళ్లీ మళ్లీ నవ్వాలి పకాపకా అంటూ సాగే సాంగ్‌లో చంద్రమోహన్ తన ట్యాలెంట్ చూపించారు. కుంటివాడి పాత్రలో హీరో చంద్రమోహన్ ఆ ఫిల్మ్‌లో నటించాడు. ఆనాటి ఫిల్మ్ లవర్స్‌ను ఈ సాంగ్ తెగ ఇంప్రెస్ చేసింది.

# బీఆర్ఎస్‌కు బీజేపీతో చీకటి ఒప్పందం

(మొదటిపేజీ తరువాయి)

పునరావృతమవుతాయని ధీమా వ్యక్తంచేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, కోదాడలలో రోడ్‌షోలు, సభల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతికి మద్దతుగా.. సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి, ఏపీపీసీసీ అధ్యక్షుడు రుద్రరాజులతో కలిసి.. డీకే శివకుమార్ పాల్గొన్నారు. డిసెంబర్ 9న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. ఇచ్చిన హామీలన్ని అమలుచేస్తామని పునరుద్ఘాటించారు. కర్ణాటకలో సర్కార్ ఏర్పడిన తొలి మంత్రివర్గ సమావేశంలోనే ఐదు గ్యారెంటీలపై ఉత్తర్వులిచ్చి వాటిని సమర్థంగా అమలు చేస్తున్నట్లు డీకే శివకుమార్ పునరుద్ఘాటించారు. అవసరమైతే కేసీఆర్, కేటీఆర్ అక్కడకి వచ్చి చూడొచ్చని మరోసారి సవాల్ విసిరారు. తెలంగాణలోనూ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలుతో పాటు.. ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నా సచివాలయానికి రాని కేసీఆర్‌ను.. శాశ్వతంగా ఫాంహౌస్‌కు పరిమితం చేద్దామని పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్, కోదాడ రోడ్‌షోలకు పెద్దఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ అభిమానులు.. ఉత్తమ్ కుమార్‌రెడ్డి సీఎం అంటూ.. నినాదాలు చేస్తూ సందడి చేశారు. డిసెంబర్ 9న సోనియా పుట్టిన రోజున ప్రత్యేక తెలంగాణ ప్రకటన వచ్చింది. ఈ డిసెంబర్ 9నే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తుంది. పదేళ్ల పాటు కేసీఆర్ సచివాలయానికి రాకుండా ఫాం హౌస్?లోనే పడుకున్నారు. ఇప్పుడు శాశ్వతంగా ఫాంహౌస్?కే పరిమితం చేద్దామని అన్నారు.


# భారాస పాలనకు చరమగీతం పాడాలి

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంటుందని చెప్పారు. 2లక్షల ఉద్యోగాలు రావాలన్నా, 500కే సిలిండర్ ఇంటికి చేరాలన్నా, 15వేలు కౌలు రైతుల ఖాతాలలో పడాలన్నా, 12వేలు రైతు కూలీలకు చెందాలన్నా, 4వేలు నెలనెలా పెన్షన్ సౌకర్యం పొందాలన్నా, 2లక్షల రైతు రుణ మాఫీ కావాలన్నా, 5లక్షలు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి పొందాలన్నా, గల్ఫ్ బాధితులకు సంక్షేమ నిధి సమకూర్చ బడాలన్నా, 2వందల యూనిట్ల విద్యుత్ ఉచితంగా పంపిణీ కావాలన్నా ప్రజలు కోరుకునే మార్పు రావాలని, కాంగ్రెస్ గెలవాలని వివరించారు. గత రెండు దశాబ్దాలుగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఓడినా గెలిచినా ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటున్న విషయాన్ని గుర్తు చేస్తూ... గత ఎన్నికలలో ప్రజలు అభిమానం ఆదరణ చూపి గెలిపించినా, కొప్పుల ఈశ్వర్, కేసిఆర్ అండతో తప్పుడు లెక్కలు తీయించి, ఇ వి ఎం లు మార్చి ఫలితాన్ని తమకు అనుకూలంగా మార్చు కున్నారని ఆరోపించారు. ఈసారి లక్ష్మణ్ కుమార్ ను గెలిపిస్తే, 10యేళ్ళలో జరగని అభివృద్ధి 5ఏళ్లలో సాధించ గలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సభకు వేలాది మంది హాజరు కాగా, మార్పు కావాలి... కాంగ్రెస్ రావాలి అని పలుమార్లు అనిపించారు. అంతకుముందు మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ ఎంపీ వివేక్ వెంకట స్వామి, డీసీసీ అధ్యక్షుడు, ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్, జువ్వాడి నర్సింగ్ రావు తదితరులు ప్రసగించారు.

# గులాబీ గూటికి పాల్వాయి స్రవంతి..!

(మొదటిపేజీ తరువాయి)



రాజ్‌గోపాల్‌రెడ్డిని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది అధిష్టానం. దీంతో మునుగోడు టికెట్ ఆశించిన నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీ వీడుతున్నారు. ఇటీవల రేవంత్ రెడ్డి ముఖ్య అనుచరుడు మునుగోడుకు చెందిన చలమల్ల కృష్ణారెడ్డి పార్టీ వీడి బీజేపీలో చేరిపోయారు. తాజాగా పాల్వాయి స్రవంతి కూడా కాంగ్రెస్ పార్టీ వీడటంతో కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఇక స్రవంతి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో.. ఆమె పార్టీ మారుతున్నట్లు ప్రచారం జరిగింది. ఈ అవాస్తవమని ఇటీవల పాల్వాయి స్రవంతి కొట్టిపారేశారు. తాను కాంగ్రెస్‌లోనే ఉంటానని చెప్పారు. అయితే, తన పార్టీలో ప్రాధాన్యం తగ్గిందన్న మనస్తాపంతో కాంగ్రెస్ వీడుతున్నట్లు స్రవంతి తెలిపారు. ఇంతలోనే ఆమె కాంగ్రెస్‌కు రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే త్వరలో అధికార పార్టీ బీఆర్ఎస్‌లో చేరనున్నట్టు తెలుస్తోంది. మంత్రి కేటీ రామారావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది.

# పీజీ వరకు బాలికలకు ఉచిత విద్య

## మధ్యప్రదేశ్‌లో బీజేపీ మ్యానిఫెస్టో విడుదల

## రైతులపై హామీల వర్షం కురిపించిన బీజేపీ

**మధ్యప్రదేశ్,నవంబర్11 :** మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికలకు అధికార బీజేపీ మ్యానిఫెస్టోను విడుదల చేసింది. అధికారంలోకి రాగానే క్వింటా వరిని 3,100 రూపాయలకు, క్వింటా గోధుమలను 2,700 రూపాయలకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ పాల్గొన్నారు. పేద కుటుంబాలకు చెందిన బాలికలకు పీజీ వరకు ఉచితంగా విద్యను అందిస్తామని పేర్కొంది. పీఎం ఉజ్వల, లాడ్లీ బహ్నా పథకం లబ్ధిదారులకు వంట గ్యాస్‌ను 450 రూపాయలకు ఇస్తామని బీజేపీ తెలిపింది. మౌలిక సదుపాయాల అభివృద్ధికి 20 వేల కోట్ల రూపాయల వ్యయం చేస్తామని హామీనిచ్చింది. ఐఐటీ, ఎయిమ్స్ తరహాలో మధ్యప్రదేశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మధ్యప్రదేశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపింది. గిరిజన ప్రాంతాల్లో ఏకలవ్య విద్యాలయాలతో పాటు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తామని పేర్కొంది. మధ్యప్రదేశ్ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఈ మ్యానిఫెస్టో రోడ్‌మ్యాప్ వంటిదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. భోపాల్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ.. సంకల్ప్‌పత్ర పేరుతో ఎన్నికల మ్యానిఫెస్టోను శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం శివరాజ్ సింగ్, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బీజేపీ హామీలు ఇవే..వచ్చే ఐదేళ్లపాటు పేదలందరికీ ఉచిత రేషన్.కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ కల్యాణ్ యోజన కింద ప్రతి రైతుకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం.ముఖ్యమంత్రి జన్ ఆవాస్ యోజన పథకాన్ని తీసుకొచ్చి, పేద ప్రజల కోసం ఇళ్ల నిర్మాణం.లాడ్లీ బెహ్నా లబ్ధిదారులకు పక్కా ఇళ్ల నిర్మాణం.15 లక్షల మంది మహిళలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ.వీటితోపాటు ఆడపిల్లలకు యుక్తవయస్సు వచ్చే వరకు ఆర్థిక సాయం, రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి కొత్త పథకాల రూపకల్పన చేయనున్నట్లు బీజేపీ మేనిఫెస్టోలో పేర్కొంది. ఆ ధైర్యం మోదీకే ఉంది! మరోవైపు, మధ్యప్రదేశ్?లోని ధార్? జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. దేశంలో చొరబాటుదారులను అరికట్టగల ధైర్యం బీజేపీ ప్రభుత్వానికే ఉందని తెలిపారు. కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమి పార్టీలకు అది సాధ్యం కాదని ఆరోపించారు. జమ్ముకశ్మీర్‌లోని ఆర్టికల్ 370ని రద్దు చేసింది మోదీ ప్రభుత్వమేనని తెలిపారు. అది రక్తపాతానికి దారితీస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్ వ్యాఖ్యలు చేసినప్పటికీ అదేం జరగలేదని అమిత్? షా చెప్పారు. దేశ సంస్కృతిని కాంగ్రెస్ ధ్వంసం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో 2018 ఎన్నికల తర్వాత 15నెలల పాటు అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలను నిలిపేసిందని ఆరోపించారు.

# ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

అనేక ప్రభుత్వాలను చూశారు. ఆ ప్రభుత్వాలకు.. మా ప్రభుత్వానికి తేడా గమనించాలి. సామాజిక న్యాయానికి బీజేపీ కట్టుబడి ఉంది. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ అనేది మా విధానం. మాదిగల పోరాటానికి మా సంపూర్ణ మద్దతు. వన్ లైఫ్, వన్ మిషన్‌లా మందకృష్ణ పోరాటం చేశారు. 30 ఏళ్ల మాదిగల పోరాటానికి నా సంపూర్ణ మద్దతు. పేదరిక నిర్మూలనే మా ప్రథమ ప్రాధాన్యం. న్యాయం చేస్తామని చెప్పి అనేక పార్టీలు మిమ్మల్ని వాడుకున్నాయి. పార్టీలు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసేందుకు వచ్చా. ఇకపై మీరు ఏదీ అడగాల్సిన అవసరం లేదు. సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్నామని మోదీ అన్నారు. మాదిగల వర్గీకరణ కోసం త్వరలో కమిటీ వేస్తాం. మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తా. ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నాం. మీ పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నాం. మీ హక్కుల సాధనలో మా తరపున సంపూర్ణ మద్దతు ఇస్తాం. వర్గీకరణకు చట్టపరంగా ఇబ్బందులు లేకుండా చేస్తామని మోదీ అన్నారు. ఇది అణగారిన వర్గాల విశ్వరూప మహాసభ అని, మందకృష్ణ మాదిగ.. తన చిన్న తమ్ముడు అని ప్రధాని మోదీ అన్నారు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు, ఎంతో ప్రేమతో ఈ సభకు తనను ఆహ్వానించారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కిషన్‌రెడ్డి, ఈటల, బండి సంజయ్, లక్ష్మణ్, మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. మహాసభ వేదికపై మందకృష్ణ మాదిగ కంటతడి పెట్టారు. మందకృష్ణ మాదిగను ప్రధాని మోదీ భుజం తట్టి ఓదార్చారు. విశ్వరూప మహాసభకు వచ్చిన మోదీకి మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. 'ఈ సభకు ప్రధాని మోదీ వస్తారని మేం ఊహించలేదు. ఈ సమాజం మమ్మల్ని మనుషులుగా చూడలేదు. ఈ సమాజం మమ్మల్ని పశువుల కంటే హీనంగా చూసింది.' మందకృష్ణ అన్నారు. పండుగ సమయంలో మనకు కావాల్సిన వారిమధ్యలోకి ఉండటం నాకు సంతోషంగా ఉంది.. అందుకే నేను రెట్టింపు ఉత్సాహంగా ఉన్నాను.. ఇంత పెద్ద సభ ఏర్పాటు చేసిన మందకృష్ణ మాదిగకు నా శుభాకాంక్షలు అన్నారు. మా ప్రభుత్వ తొలి లక్ష్యం పేదరిక నిర్మూలన.. అణగారిన వర్గాలకు అండగా బీజేపీ ఉంటుందన్నారు మోదీ. ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. 'తెలంగాణ పోరాటంలో అన్ని వర్గాలు పాల్గొన్నాయి. అధికారంలో వచ్చాక బీఆర్ఎస్ అందరినీ విస్మరించింది. ఎన్నో బలిదానాల తర్వాత తెలంగాణ ఏర్పడింది. దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ మాట తప్పారు. దళితుల సీఎం కుర్చీని కేసీఆర్ కబ్జా చేశారు. మాదిగ సామాజికవర్గాన్ని కూడా విస్మరించారు. తెలంగాణ అస్థిత్వాన్ని బీఆర్ఎస్ కాపాడలేకపోయింది. దళిత బంధుతో మాదిగలకు న్యాయం జరగలేదు. 3 ఎకరాల భూమి హామీని బీఆర్ఎస్ నిలబెట్టుకోలేదు. దళితబంధు పథకం వల్ల బిఆర్ఎస్ నేతలకే మేలు జరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళిత విరోధులు. ఆ రెండు పార్టీలతో దళితులు జాగ్రత్తగా ఉండాలి. కొత్త రాజ్యాంగం పేరుతో కేసీఆర్ అంబేద్కర్‌ని అవమానించారు. కాంగ్రెస్ వారు అంబేద్కర్‌ను ఎన్నికల్లో రెండుసార్లు ఓడించారు. కాంగ్రెస్ పార్లమెంట్‌లో అంబేద్కర్ చిత్రపటం కూడా పెట్టలేదు. అంబేద్కర్‌కు భారతరత్న కూడా కాంగ్రెస్ ఇవ్వలేదు. మేం వచ్చాకే అంబేద్కర్ ఫొటో పెట్టాం.. భారతరత్న ఇచ్చాం. గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీదే. తెలంగాణ అస్తిత్వాన్ని కెసిఆర్ ప్రభుత్వం కాపాడలేకపోయిందని మోదీ విమర్శించారు.ఇరిగేషన్ స్కీంలను ఇరిగేషన్ స్కామ్‌లుగా మార్చారు. ఢిల్లీలో ఆప్‌తో కలిసి బీఆర్ఎస్ అవినీతికి పాల్పడింది. లిక్కర్ స్కామ్‌లో రెండు పార్టీల ప్రమేయం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటేనే అవినీతికి నిదర్శనం. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసే ఉన్నాయి. ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నట్లు నటిస్తున్నారు. ఆ రెండు పార్టీల టార్గెట్ బీజేపీనే.' అని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వ తొలి లక్ష్యం పేదరిక నిర్మూలన. బీజేపీ మాత్రమే అణగారిన వర్గాలకు అండగా నిలిచింది. కాశీ విశ్వనాథుడి దీవెనలతోనే నేను ప్రధానిగా మీ ముందు ఉన్నాను. పండుగ సమయంలో మనకు కావాల్సిన వాళ్ల మధ్య ఉంటే.. ఆనందం రెట్టింపు అవుతుందని మోదీ అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను ఎన్నికల్లో రెండు సార్లు ఓడించిందన్నారు. పార్లమెంట్ లో కనీసం అంబేద్కర్ ఫోటో కూడా పెట్టనివ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత రత్న కూడా ఇవ్వలేదన్నారు.

# బెల్లంపల్లి,చెన్నూరుల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

(మొదటిపేజీ తరువాయి)



ఖాతాల్లో ఎలా పడ్డాయో చెప్పాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 30,500 కోట్లతో నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు కు 1,50,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనుడు సీఎం కేసీఆర్ అంటూ మండిపడ్డారు... బెల్లంపల్లి సభకు హాజరైన ఈ జన ప్రవాహాన్ని చూస్తోంటే గోదావరి నది ఈ మైదానంలో ప్రవాహించినట్లుంది అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు వినిపించే పేరు కాకా వెంకటస్వామి. దేశంలో గాంధీ కుటుంబంలా తెలంగాణలో వెంకటస్వామి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి పట్టాదారులన్నారు. గడ్డం వినోద్, వివేక్ లను అత్యధిక మెజారిటీతో గెలిపంచాలని ఓటర్లను రేవంత్ కోరారు. ఆదిలాబాద్ ఆత్మగౌరవం పెరగాలంటే ఈ ఇద్దర్నీ గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆదిలాబాద్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఇసుక మీద ప్రాజెక్టులు కట్టిన ఘనుడు అంటూ తెలంగాణ సీఎంపై రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ మెడిగడ్డకు తీసుకెళ్లిండు. ఇప్పుడు చూస్తే మేడిగడ్డ కుంగిపోయింది.. అన్నారం మిగిలిపోయింది. సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం వాన వస్తేనే కుంగిపోయిందని.. అంత పెద్ద ప్రాజెక్టును ఇసుక మీద ఎవరైనా కడతారా? అదేమైన పేక మేడనా? అని ప్రశ్నించారు. మేడిగడ్డ అణా పైసకు పనికిరాదు.. అన్నారం అక్కరకు రాదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'దుర్గం దుర్మార్గాల గురించి తెలంగాణతో పాటు దేశమంతా తెలుసునని, అలాంటి వ్యక్తిని గెలిపించాలని సీఎం కేసీఆర్ చెబుతుండు. అసలు చెన్నూరు ఎమ్మెల్యేకు అన్ని ఆస్తులు ఎలా వచ్చాయి? సింగరేణి ఉద్యోగాలు, భూముల్ని బీఆర్ఎస్ నేతలు అమ్ముకోలేదా? అలాంటి వారినా కేసీఆర్ గెలిపించాలనేది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను తొలగిస్తాం' అని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు. కానీ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత కరెంట్ కు కాంగ్రెస్ పార్టీ పేటెంట్. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి తీరుతాం. ధరణి తీసేస్తే రైతు బంధు రాదని కేసీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తుండు. అయితే ధరణి రాకముందు 2018లో కేసీఆర్ రైతు బంధు ఎలా ఇచ్చారు?. ధరణి కంటే మెరుగైన టెక్నాలజీని కాంగ్రెస్ అందుబాటులోకి తీసుకొస్తుంది. రైతు భరోసా ద్వారా రైతులకు ప్రతీ ఎకరానికి ఏటా రూ.15వేలు, రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12వేలు అందిస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇచినట్లే... కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుంది. కాంగ్రెస్ గెలువుతోనే ఆదిలాబాద్, రాష్ట్రం సైతం అభివృద్ధి చెందుతుందని' టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బెల్లంపల్లి, రామగుండంలలో నిర్వహించిన భారీ బహిరంగసభల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రాణహిత-చేవెళ్ల నిర్మాణం కాకా వెంకటస్వామి కల అని, ఆయన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదన పెట్టారని, ఆయన ఆలోచనతోనే తుమ్మడి హెట్టి వద్ద ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని అన్నారు.

# బిర్యానీ సెంటర్లకు పెరిగిన ఆర్డర్లు

## కార్యకర్తల కోసం నేతల వెచ్చింపు

**హైదరాబాద్,నవంబర్11 :**ఎన్నికలంటే.. ప్రచారం.. ప్రసంగాలే కాదు.. రుచికరమైన వంటకాలతో అందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేయాల్సిందే. పార్టీ నేతలు.. కార్యకర్తలు.. ప్రచారానికి వెంట నడిచే మహిళలు, పురుషులకు నోరూరించే రుచికరమైన విందు ఉండకపోతే వారంతా వెనక్కి పోతారు. ఫలితంగా ప్రస్తుతం హైదరాబాద్ బిర్యానీకి విపరీతమైన డిమాండ్ పెరిగింది. ఎన్నికల సీజన్‌లో నేతల వెంట తిరిగే అభిమానులు, కార్యకర్తలు బిర్యానీ లేకపోతే ప్రచారానికి డుమ్మా కొడుతున్నారు. ముందు రోజుపిలుపు వచ్చిన వెంటనే బిర్యానీ ఉండాల్సిందేనని తేల్చిచెబుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితులు జయాపజయాలు ఎలా ఉన్నా మందు, బిర్యానీ పెట్టడం అభ్యర్థులకు సవాల్‌గా మారింది. అందుకే అడిగిన వెంటనే కాదనలేక పోతున్నారు. ఓట్ల పండగ పుణ్యమాంటూ వంటమేస్త్రీలకు గిరాకీ ఏర్పడింది. ఉదయం, సాయంత్రం సుమారు 200-300 మందికి వంట చేసే అవకాశం దక్కిందంటున్నారు. హైదరాబాద్‌లో పలు బిర్యానీ సెంటర్లకు కూడా గిరాకీ పెరుగుతోంది. ఆర్డర్లను బట్టి బిర్యానీలు అందిస్తున్నారు. హోటల్‌లో ప్రతిరోజూ 3000-4000 వరకూ అదనంగా చికెన్ బిర్యానీ ప్యాకెట్లు విక్రయిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అధికంగా ఓటర్లు శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్ వంటి నియోజకవర్గాలు, నగరంలోని కీలకమైన జూబ్లీహిల్స్, ముషీరాబాద్, ఖైరతాబాద్ పరిధిలో ఫంక్షన్ హాళ్లు, అపార్ట్‌మెంట్స్ సెల్లార్లను అద్దెకు తీసుకొని వంటశాలలుగా మార్చుతున్నారు. ఈనెల 13 నుంచి కార్తికమాసం ప్రారంభంతో శాకాహార వంటకాలు కూడా చేయాల్సి ఉంటుందనే అభిప్రాయం పలువురు వ్యక్తంచేశారు. బిర్యానీ లేకపోతే ప్రచారానికి డుమ్మా కొడుతున్నారంటూ గల్లీ లీడర్లు వాపోతున్నారు. వీళ్లను ఒప్పించి నాయకుడి వెంట నడిపించేందుకు రోజూ ప్యాకెట్లు కొనటమో, వంటకాలు చేయించటమో చేస్తున్నారు.

# 13న సెలవు కోసం సిఎస్ లేఖ

## ఎన్నికల విధుల్లో లేని వారికే వర్తింపు

**హైదరాబాద్,నవంబర్11 :**దీపావళి సందర్భంగా సోమవారం ప్రభుత్వ సెలవు ప్రకటించేందుకు అనుమతించాలని ఎన్నికల సంఘానికి సీఎస్ శాంతి కుమారి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఉంది. నెగోషియెబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్టు ప్రకారం ప్రభుత్వ సెలవు ప్రకటనకు నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ అడ్డంకిగా మారింది. దీంతో పూర్తి స్థాయి సెలవును ప్రకటించే అవకాశం ప్రభుత్వానికి లేదు. అందువల్ల ఆప్షనల్ హాలిడే లేదా ఎన్నికల ప్రక్రియతో సంబంధం లేని ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు సెలవు ఇచ్చేందుకు అనుమతించాలని కోరుతూ సీఈఓకు ప్రభుత్వం లేఖ రాసింది. ఎన్నికల విధుల్లో ఉన్నవారికి మినహాయించి, మిగతా వాళ్లకు ఆప్షనల్ హాలీడే ప్రకటించే అవకాశం ఉంది.

# తెలంగాణలో కాంగ్రెస్ వేవ్

**విజయవాడ,నవంబర్11:** తెలంగాణ ప్రజలు ప్రభుత్వ మార్పు కోరుకుంటున్నారని, నిన్న (శుక్రవారం) తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అక్కడ కాంగ్రెస్ వేవ్ నడుస్తోందని.. తెలంగాణ ప్రజలు సోనియా గాంధీపై విశ్వాసంతో ఉన్నారని, కాంగ్రెస్ విజయం ఖాయమని కర్నాటక డిప్యూటీ సిఎం డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. శనివారం విజయవాడ వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏపీలో కూడా ఏదొకరోజు తప్పకుండా అధికారంలోకి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బీఎస్పీ తోనే మార్పు సాధ్యం

**మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా**



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 11 (ప్రజామంటలు):** స్వాతంత్ర్యం వచ్చిన నుండి నేటి వరకు మంథని నియోజకవర్గంలో సాగుతున్న మూస రాజకీయాలను మార్చేది బీఎస్పీ అని ఆ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణ రెడ్డి (నారన్న) అన్నారు. శనివారంనాడు మలహార్ రావు మండలం లోని పలు గ్రామాలకు చెందిన బిఆరెస్, కాంగ్రెస్ పార్టీ ల కార్యకర్తలు బిఎస్పీలో చేరగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ నియోజక వర్గం నుండి పోటీలో ఉన్నవారు అన్ని విద్యలు నేర్చిన వారని వారి విద్యలకు మనం బదులు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది అని అందుకోసం మనమందరంకలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మంథని నియోజకవర్గంలో అక్రమాలు, అరాచకాలు చేస్తున్న కాంగ్రెస్, బిఅరెస్ పార్టీ నాయకులను మట్టిలో కలపడానికి, బహుజనులంత ఏకమై, మంథనిని పట్టి పీడిస్తున్న నాయకులను మంథని నుండి తరిమివేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శేఖర్, అమీన్ లతో పాటు పలు మండలాల అధ్యక్షులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఏకెవిఆర్ కళాశాలలో గ్రీన్ దీపావళి వేడుకలు



**భీమదేవరపల్లి నవంబర్ 11 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ ఏకెవిఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దీపావళి సందర్భంగా "గ్రీన్ దీపావళి" వేడుకలు నిర్వహించారు. పెరుగుతున్న కాలుష్యం సమస్త జీవరాశికి హాని కలిగిస్తుందని అందుకే విద్యార్థులు క్రాకర్స్ లేకుండా దీపావళి జరుపుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. అందులో భాగంగా హరిత దీపావళి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ, పర్యావరణ అనుకూలమైన దీపావళిని విద్యార్థులకు, సమాజానికి అవగాహన కల్పించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు ప్రచారం నిర్వహించాలి

**ర్యాలీలు, సభల నిర్వహణకు ముందస్తు అనుమతి తప్పనిసరి**

**సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సైతం అభ్యర్థుల ఖర్చుల ఖాతాలో నమోదు**

**సామాజిక మాధ్యమాల్లో, టి.వి. లలో ప్రచారం చేసే వీడియో ఆడియోలకు ముందస్తు అనుమతి తీసుకోవాలి**

**ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు**

**ఎన్నికల నిర్వహణ పట్ల ఫిర్యాదులు ఉంటే నేరుగా ఎన్నికల పరిశీలకులకు ఫోన్ ద్వారా తెలియజేయవచ్చు**

**ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**కలెక్టర్ భవేష్ మిశ్రా**



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (ప్రజామంటలు):** భూపాలపల్లి అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగే ఎన్నికల కోసం పోటీలు పడే అభ్యర్థులు నిబంధనల మేరకు ఎన్నికల ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, భూపాల్ పల్లి సాధారణ పరిశీలకులు అభయ్ నందన్ అభస్తా, ఎన్నికల వ్యయ పరిశీలకులు కౌశిక్ రాయ్, పోలీస్ పరిశీలకులు అమిత్ కుమార్ లతో కలిసి పోటీపడే అభ్యర్థులు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వివిధ టీమ్‌ల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాల్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నిర్వహణ కోసం నామినేషన్ల స్వీకరణ పూర్తయిందని, 13న నామినేషన్ల స్క్రుటిని ఉంటుంద ని, నవంబర్ 15 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ 80 ఏళ్లు పై పడ్డ వృద్ధులకు, దివ్యాంగులకు ,కోవిడ్ పేషెంట్లకు ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, దీనికోసం భూపాలపల్లి దాదాపు 144 మంది దరఖాస్తు చేసుకున్నారని, రిటర్నింగ్ అధికారి ద్వారా వీరి వివరాలు రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేస్తామని తెలిపారు. నవంబర్ 18న బ్యాలెట్ పేపర్ ముద్రణ జరుగుతుందని, అనంతరం రిటర్నింగ్ అధికారి సదరు ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు స్వీకరించేందుకు బృందాలను వీడియోగ్రఫీ తో కలిపి పంపుతారని, రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం హాజరు కావచ్చు అని కలెక్టర్ తెలిపారు. భారత్ ఎన్నికల కమిషన్ 13 రకాల అత్యవసర సేవా విభాగంలో పనిచేసే వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించిందని వీరి కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఒక తేదీని నిర్ణయించి, ఆరోజు పోస్టల్ ఓటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సదరు వివరాలు రిటర్నింగ్ అధికారి అందజేస్తారని తెలిపారు.ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులకు సైతం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందని, వీరి వివరాలను సైతం రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేస్తామని అన్నారు. ఎన్నికల పోటిలో 15 కంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోటిలో ఉంటే అదనపు బ్యాలెట్ యూనిట్ అవసరమవుతుందని, మరో మారు ఈవిఎం ర్యాండమైజేషన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ పై ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల సమీపిస్తున్న సమయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన విఐపి ప్రచారం కోసం హెలిపాడ్ వినియోగించుకోవడానికి 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయాలలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఉండే ఫిర్యాదుల పరిష్కారానికి సి విజల్ యాప్ ను విస్తృతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలలో విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, అక్రమ డబ్బు మద్యం పంపిణీ, ఇతర ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుని ఫోన్ నెంబర్ ఎవరికి తెలియదని, వివరాలు గోప్యంగా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని అన్నారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల పర్యవేక్షించేందుకు ఎన్నికల సాధారణ పరిశీలకులు అభయ్ నందన్ అభస్తా ఫోన్ నెంబర్ 8977550382 , ఎన్నికల వ్యయ పరిశీలకులు కౌశిక్ రాయ్ ఫోన్ నెంబర్ 8977550383, పోలిస్ పరిశీలకులు అమిత్ కుమార్ ఫోన్ నెంబర్ ఫోన్ నెంబర్ 8904828129ల నందు అందుబాటులో ఉంటారని, ఏమైనా సమస్యలు, ఫిర్యాదు ఉంటే తెలియజేయవచ్చున్నారు. ఎన్నికల నిర్వహణ పర్యవేక్షణ కోసం సమీకృత కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఏదైనా సందేహాలు ఉంటే 08713293371 నెంబర్ నందు సంప్రదించాలని తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీలు, సభల నిర్వహణకు ముందస్తు అను మతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు జిల్లాలో నిర్దేశించిన రేట్ చార్ట్ ప్రకారం నమోదు చేయడం జరుగు తుందని, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సైతం అభ్యర్థుల ఖాతాలో నమోదు చేయడం జరుగుతుందని, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వీడియో, ఆడియో లకు ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. భూపాలపల్లి ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ.... ప్రజాస్వామ్య పండుగగా ఎన్నికలను పారదర్శకంగా పవిత్రంగా నిర్వహించాలని అన్నారు. ప్రతి అంశానికి సంబంధించి ఎన్నికల కమిష న్ నిర్దేశిత మార్గదర్శకాలు సూచించిం దని, వాటిని తూచ తప్పకుండా పాటిం చాలని అన్నారు. అనంతరం సమీకృత కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్/ మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కమిటీ లను, అంబేద్కర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం లను పరిశీలించారు. ఈ సమావేశంలో జనరల్ అబ్జర్వర్ అభయ నందన్ అబస్త, పోలీస్ అబ్జర్వర్ అమిత్ కుమార్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ కౌశిక్ రాయి జిల్లా ఎస్పీ కిరణ్ కరే అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పోటిలో ఉన్న అభ్యర్థులు, వివిధ టీం లోని అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిన్‌పల్లి నుండి ప్రచారం ప్రారంభించిన జువ్వాడి నరసింగరావు



**కోరుట్ల రూరల్ నవంబర్ 11 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గం శాసనసభకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిన్న నామినేషన్ దాఖలు చేసిన జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గంలోని జోగిన్ పల్లి గ్రామం లో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పంచలింగేశ్వర స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకున్న తరువాత పాదయాత్రగా గ్రామంలో తన ఎన్నికల ప్రచారాన్ని మొదటగా ప్రారంభించారు. గ్రామంలోని మహిళలు 600 మంది మహిళలు నర్సింగరావుకు తిలకం దిద్ది మంగళహారతులతో స్వాగతం పలికారు. గ్రామంలోని పాదయాత్ర ద్వారా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు గ్రామం నుండి కల్లూరు రోడ్డు తాము గెలిచిన మొట్టమొదట ప్రాధాన్యత ఇచ్చి ఈ పని పూర్తి చేస్తామని అలాగే గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే ఇప్పటివరకు గ్రామంలో ఏ సమస్యను కూడా పరిష్కరించకుండా అభివృద్ధి అనేది లేకుండా చేశారని తాము ఎన్నికల్లో గెలిచిన అనంతరం మొదటి ప్రాధాన్యం జోగన్ పల్లె గ్రామానికి ఇస్తామని జువ్వాడి నరసింగరావు ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను కూడా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు బుగ్గారం మాజీ ఎమ్మెల్యే ఏనుగు నారాయణరెడ్డి, కోడలు మాజీ ఎంపీపీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు భూలక్ష్మి బుచ్చిరెడ్డి, కోరుట్ల మండల బ్లాక్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు కొంతం రాజం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సహదేవ్, ఏనుగు బలవంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, గంగాధర్, గౌతమ్ రెడ్డి, శ్రీహరి, బద్ది శేఖర్, నర్సయ్య, సుదర్శన్ మరియు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం గ్రామంలోని యువకులు కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం అని చెప్పవచ్చు.

## బేస్ బాల్ లో "జాగృతి" విద్యార్థుల ప్రతిభ


**రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించిన యాజమాన్యం**




**హనుమకొండ నవంబర్ 11 (ప్రజామంటలు):** రాష్ట్ర స్థాయిలో 36 వ, సీనియర్ మహిళ బేస్ బాల్ కు భీమారంలోని జాగృతి మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల యజమాన్యం తెలిపారు. శుక్రవారం కళాశాలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను కళాశాల యజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 36 వ, సీనియర్ మహిళ బేస్ బాల్ అసోసియేషన్ మెదక్ జిల్లా మనోహరాబాద్ లో నిర్వహించిన సీనియర్ బేస్ బాల్ మహిళా జిల్లా స్థాయి పోటీలలో తమ కళాశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. వారిలో గూగులోతు శ్రావణి, జాటోత్ కల్పన, ధారావత్ శైలజలు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. తమ కళాశాలలో చదివే విద్యార్థుల యొక్క అభిరుచులకు అనుగుణంగా, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్ది మహేందర్, డైరెక్టర్లు ఎల్దీ రవీందర్, డి. శ్రీనివాస్ రెడ్డి, ఏ. సునీల్, కళాశాల ప్రిన్సిపల్ యల్ ఉమాపతి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్ల కుమారస్వామి, చిట్యాల నరేష్ తదితరులు ఉన్నారు.

## నవంబర్ 18న జగిత్యాలలో ఉద్యమకారుల సదస్సు

**ముఖ్యఅతిథిగా ప్రొ. కోదండరాం రాక**



**జగిత్యాల నవంబర్ 11 (ప్రజామంటలు):** పదేండ్ల తెలంగాణ పాలన, అమరుల ఆశయాలపై జగిత్యాల జిల్లా కేంద్రములో ఈనెల 18 శనివారం తెలంగాణ ఉద్యమ కారుల సదస్సు నిర్వహించ నున్నట్లు ఉద్యమాల జెఏసి నాయకులు, తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల రథసారథి, తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ యం.కోదండరాం తో పాటు పలువురు వక్తలు హాజరు కానున్నట్లు ఆయన సూచించారు. జర్నలిస్టులు, కవులు, కళాకారులు, రచయితలు, విద్యావంతులు, విద్యార్థులు, యువత, తెలంగాణ ఉద్యమంలో కృషి చేసిన జెఏసి నాయకులు, జెఏసి సభ్యులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు, కార్మికులు, కర్షకులు తదితరులు ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని చుక్క గంగారెడ్డి పిలుపు నిచ్చారు.

# బెదిరిస్తే భయపడే రకం కాదు

**జగిత్యాల అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణీ**



**జగిత్యాల నవంబర్ 11 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట్, గుట్రాజుపల్లి, హబ్సిపూర్, తకళ్ళపెల్లి, కల్లెద గ్రామాలలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. భోగ శ్రావణి. జగిత్యాల రూరల్ మండలంలోని గుంట్రాజ్ పల్లి గ్రామంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలను అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకులు బెదిరించిన సంఘటనపై శనివారం సంబంధిత నాయకులు, కార్యకర్తలు జగిత్యాల అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సినిమాల్లో చూసిన మాదిరిగా అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీకి చెందిన కార్యకర్తలను బెదిరింపులకు పాల్పడడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. అసలు మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా అని ప్రశ్నించారు. ఇక్కడ ఉన్నది భోగ శ్రావణి అని, ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని, తమ నాయకులు, కార్యకర్తలు, ప్రజలపై ఈగ వాలినా సహించబోయేది లేదని, అక్రమ కేసులకు భయపడేది లేదని అన్నారు. తమ నాయకులు, కార్యకర్తలపై ఇలాంటి బెదిరింపు రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తమ ఊరు తమ ఊరు అంటారు కానీ, తమ సొంత ఊరికి ఏం చేశారని, అక్రమ ఇసుక దందాలు తప్పితే ప్రజలకు వీరు చేసింది ఏమీ లేదని అన్నారు. ప్రశ్నించే వారు లేకనే వీరు ఆడింది ఆట పాడింది పాటగా మారిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు సామాన్య ప్రజలకు ఏమి రావని అన్నారు. బీజేపీకి ఓటేస్తే పింఛన్లు బంద్ అయితాయని దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు అన్నారు. వీరి పాలనలో కొత్త పింఛన్లు గానీ కొత్త రేషన్ కార్డులు గానీ రావని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందిస్తామని అన్నారు. 2014 నుంచి మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇస్తామని చెప్పారని, ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం తాను ప్రశ్నించడానికి ముందుకు వచ్చానని, ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రురల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంటినేని రమేష్, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ కొక్కు గణేష్, మండల కిషన్ మోర్చా అధ్యక్షులు కర్రె నర్సింహారెడ్డి, గ్రామ అధ్యక్షుడు గుర్రాల తిరుపతి రెడ్డి, బూత్ అధ్యక్షుడు బొడ్డు గంగాధర్, యువమోర్చా అధ్యక్షులు జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబరి కళావతి, బూత్ అధ్యక్షులు తల్లా శ్రీనివాస్ గౌడ్,మహిళ మోర్చా అధ్యక్షురాలు పత్తి రమేశ్వరి, బూత్ అధ్యక్షులు ధర్మేంద్ర చారి, బూత్ అధ్యక్షులు కచ్చు మునిరాజు బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మైనార్టీ డిక్లరేషన్

**లౌకికవాదం అంటే ఇదేనా?**

**బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి**



**జగిత్యాల నవంబర్ 11 (ప్రజామంటలు):** 1885లో బ్రిటన్ కు చెందిన ఏ.వో హ్యూమ్ అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీని స్థాపించి దేశాన్ని విభజించి పాలించడం నేర్పించాడని అదే విధానం నేటి కాంగ్రెస్ పార్టీ కూడా అవలంబిస్తు మైనార్టీ డిక్లరేషన్ బీసీ డిక్లరేషన్ అంటూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి విమర్శించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్ లో పెళ్లి చేసుకున్న ముస్లిం జంటకు లక్ష అరవై వేలు పదవ తరగతి చదువుకున్న ముస్లింలకు పదివేలు ఇంటర్మీడియట్ చదువుకుంటే పదిహేను వేలు డిగ్రీ చదివితే ఇరవై ఐదు వేలు పీజీ చదివితే లక్ష రూపాయలు ఎం.ఫిల్ చదివితే 5 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించడం ముస్లింల ఓట్లు గంపగుత్తగా వేయించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పన్నిన కుట్ర అని అన్నారు.అదేవిధంగా పెళ్లి చేసుకున్న హిందూ జంటలకు లక్ష అరవై వేలు హిందువులు చదువుకుంటే మైనార్టీలకు ఇస్తానన్న రూపా యలు ఇస్తామని ఎందుకు ప్రకటించలేదని హిందువులు ఏం పాపం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ హిందువులను కులాల వారిగా విభజించి మైనారిటీలు మెజారిటీలు అంటూ విభజించి పాలించి భారతీయుల అనైక్యతకు దారితీసిందని స్వాతంత్రం వచ్చాక మొదటి ముగ్గురు కేంద్ర విద్యాశాఖ మంత్రులుగా ముస్లింలు కొనసాగడం వల్లనే భారతీయ సంస్కృతి నాశనం చేయాలని కుట్ర పన్నారని అన్నారు.నేటి కాంగ్రెస్ కూడా అదే దారిలో పయనిస్తుందని కాంగ్రెస్ను ఓడించి విభజన రాజకీయాలకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. ముందుగా రాష్ట్రంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ రద్దుకు డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే హిందువుల గుళ్లపై ప్రభుత్వం ఎలా పెత్తనం చెలాయిస్తుందో అలాగే ఈ రాష్ట్రంలోని మసీదులను చర్చిలను అన్నింటిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని వాటిద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వానికి చెందేలా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసమావేశంలో బీజేపీ నాయకురాళ్లు బండపెల్లి మల్లేశ్వరి, మమత, లక్ష్మి, పద్మ, సోము, చామంతి తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages 12-11)f_times of varha main (13-2).qxd 11/12/2023 6:35 AM Page 5



# మరోసారి గెలిపిస్తే ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తా

## జగిత్యాల టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్‌కుమార్



**జగిత్యాల నవంబర్ 11 (ప్రజామంటలు):** జగిత్యాల మండలంలో ఎన్నికల ప్రచారం సేవే నా మతం. ప్రజలే నా జీవితమని, మీకు కష్టం వస్తే ఆ కష్టాన్ని నాదిగా భావించి పరిష్కరిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల మండలంలోని నర్సింగాపూర్, వంజరి పల్లి, గొల్లపల్లె, జాబితాపూర్, ధర్మారం గ్రామాల్లో ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాకంటె ముందు కరంటు ఎట్లుండే ఇప్పుడెట్లుంది అని ఆలోచించుకోవాలని, నాడు ట్రాన్స్‌ఫార్మర్లు ఎలా కాలిపోయినయో కాలిన కరంటు మోటార్లను రిపేర్ చేసేందుకు ఎలా తీసుకెల్లినమో మరువద్దని, వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ అందించిన బీఆర్ఎస్ సర్కారు కావాలా? మూడు గంటల కరంటు సాలంటున్న కాంగ్రెస్ కావాలో ఆలోచించి ఓటు వేయాలని సీఎం కేసీఆర్ ఆద్వర్యంలో రాష్ట్రం, జగిత్యాల నియోజకవర్గంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. నిరంతర ఉచిత విద్యుత్, పంట పెట్టుబడి సాయం వల్ల పంట సాగు గణనీయంగా పెరిగిందన్నారు. ఒక్క నర్సింగాపూర్‌లోనే రూ. 10.50కోట్లు రైతు బంధు పథకం ద్వారా రైతులకు అందచేశామని, రూ. 2కోట్లు రుణమాఫీ ద్వారా పంటరుణాలను మాఫీ చేశామన్నారు. 15 మంది రైతులు మృతిచెందితే ప్రతి రైతు కుటుంబానికి రూ. 5లక్షలు అందచేశామన్నారు. గడిచిన 77ఏండ్లలో రైతు మరణిస్తే ఏ ఒక్కరికి ఒక్క రూపాయి ఇచ్చిన పాపానపోలేదన్నారు. రైతు బీమా తరహాలోనే కేసీఆర్ బీమా పేరుతో ప్రతి పేద వ్యక్తికి రూ. 5లక్షల ఉచిత బీమా చేస్తామన్నారు. గ్రామంలో వంద మందికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రతి సర్కారు బడిని అభివృద్ధి చేసుకుని ఇంగ్లీష్ మీడియం, సన్నబియ్యంతో మాద్యాహ్న బోజనం, గురుకుల పాఠశాలలు, కళాశాల ఏర్పాటు, 100 పడకల మాతా శిశు కేంద్రం, 650 పడకల సామర్థ్యం గల మెడికల్ కళాశాల అనుబంధ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలను అందుబాటులోకి తెచ్చామన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మీ ద్వారా రూ. 1లక్ష, గర్భినీలకు పౌష్టికాహారం, డెలివరీ అయిన తర్వాత కేసీఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మీ కింద ఆడబిడ్డ పుడితే రూ. 13వేలు, మగ బిడ్డకు రూ. 12వేలు అందిస్తున్నామన్నారు. బీడీ కార్మికులకు రూ. 2వేల పెన్షన్ అందిస్తున్నామని, పీఎఫ్ కట్ చేసుకుంటున్న కేంద్రం ఒక్క రూపాయి కూడా బీడీ కార్మికులకు చెల్లిస్తలేదని, ఎప్పుడో రిటైర్ అయిన తర్వాత ఇస్తామంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ పేదల, మహిళల, రైతుల పక్షపాతి ప్రభుత్వంగా పేరుగాంచిందన్నారు. జగిత్యాల మున్సిపల్ మాస్టర్ ప్లాన్‌లో నర్సింగాపూర్ గ్రామాన్ని చేర్చడంలో తన పాత్ర ఏమీలేదని, మాస్టర్ ప్లాన్‌ను ఎనిమిది నెలల క్రితమే రద్దు చేశామని, రద్దు చేసిన కాగితాలను సైతం గ్రామస్తులకు అందచేశామన్నారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుటుంబ వ్యక్తి నర్సింగాపూర్ గ్రామంలో భూమి కబ్జా చేశాడని గ్రామస్థులు ఆరోపణలు చేశారన్నారు. 2018 ఎన్నికల్లో ఓటమి పాలైన జీవన్‌రెడ్డికి పట్టభద్రులు ఎమ్మెల్సీగా గెలిపించారని, ఆయనకు మరో రెండేండ్ల పదవీ కాలం ఉందని, వయసు రిత్యా జీవన్‌రెడ్డికి రెండేండ్ల పదవీకాలం సరిపోద్దన్నారు. నర్సింగాపూర్‌లో గత మున్సిపల్ ఆద్వర్యంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేశారని, ఆ సమయంలో నేను ఎమ్మెల్యేగా కూడా లేనని, డంపింగ్ యార్డును సక్రమంగా కట్టకపోవడంతో సమస్యలు వచ్చాయని, బయోమైనింగ్ విధానం ద్వారా డంపింగ్ యార్డు నుండి పొగ రాకుండా ఉండేందుకు రసాయనాలు చల్లి సమస్యను పరిష్కరించానన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మీకు కష్టం...నష్టం కలుగకుండా చూసుకుంటానని, ఈ నెల 30న జరిగే ఎన్నికల రోజు కారు గుర్తుపై ఓటేసి భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జడ్పీ చేర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ గత పాలకులు ఎస్సీ వర్గాన్ని ఓట్లకు, పనుల కోసమే వాడుకున్నారని, కాని సీఎం కేసీఆర్ దళితులను ఆర్థికంగ అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితుల ముఖాల్లో చిరునవ్వులు పూయించారన్నారు. ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళితబంధు పథకాన్ని వర్తింపచేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరను విపరీతంగా పెంచి పేదలకు సిలిండర్‌ను భారం చేసిందని, భారం అవుతుందనే ఉద్దేశ్యంతో రూ. 400కే సిలిండర్‌ను అందిస్తామన్నారు. దళితులకు ఇచ్చిన భూమి విషయంలో ఉన్న సమస్యను పరిష్కరించానని, 8 ఎకరాల భూమిని గ్రామ దళితులకు మంజూరు చేశామని, ఎన్నికల తర్వాత ప్రొసీడింగ్ పత్రాలు అందచేస్తామన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి బాటలో నడుపుతూ సంక్షేమ ఫలాలను అందిస్తు, ప్రజా సేవే లక్ష్యంగా సాగుతున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు, ఎల్లా రెడ్డి, మహిపాల్ రెడ్డి, దావ సురేష్, నక్కల రవీందర్ రెడ్డి, సందీప్ రావు, సదాశివ రావు, సురేందర్, చెరుకు జాన్, గంగాధర్, మహేష్, సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# త్రికూటేశ్వర ఆలయంలో ధన త్రయోదశి వేడుకలు



**భీమదేవరపల్లి నవంబర్ 11 (ప్రజామంటలు):** దీపావళి సందర్భంగా మండలంలోని అతి ప్రాచీన కట్టడం త్రికూటేశ్వర ఆలయంలో ధన త్రయోదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పరమశివునికి అన్నంతో అభిషేకం చేశారు. ఈ సందర్భం గా ఆలయ అర్చకులు చక్రచారి మాట్లాడుతూ ఘన త్రయోదశి లో మృత్యుకు అధిపతి అయిన యముడు ఈ రోజున పూజింపబడతాడన్నారు. అందుకే ఈరోజును యమదీపాన్ అని కూడా అంటారని అన్నారు. ఈరోజు పూజించడం వల్ల సంపద, శ్రేయస్సు, ఆయుష్షు పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**జమ్మికుంట నవంబర్ 11 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామంలో వొడితల ప్రణవ్ స్వగృహంలో వీణవంక మండలం కల్లుపల్లి గ్రామానికి చెందిన సుమారు 100కు పైగా యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ మధుకర్, దుర్గం బిక్షపతి, మునిగాల రాజు, బండారి రమేష్, రాపర్తి రవి, నంది పాట సమ్మయ్య, నేతకాని సంఘం మండల ఉపాధ్యక్షులు బండారి రవి, పానుగంటి పరుశురాములు, పల్లె బుచ్చయ్య, కారుపాకల రాజయ్య, బండారి లక్ష్మయ్య, సజ్జనపు శ్రీనివాస్, దండవేణి పరుశురాములు పాటు సుమారు వందమంది పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ కండువ కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మాజీ మార్కెట్ డైరెక్టర్ పెద్ది కుమార్, రవికుమార్, శ్రీనివాస్, నరేష్, శ్రీనివాస్, వెంకటేష్, రవి, మర్రివానిపల్లి మాజీ సర్పంచ్ వీరన్న, రవీందర్ రెడ్డి, సంజీవ్, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, సమ్మిరెడ్డి, మల్లారెడ్డి, సంపత్, రజియా, రవీందర్ రెడ్డి, పార్టీలోకి చేరారు ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఉప సర్పంచ్ దంసాని తిరుపతి తోపాటు యూత్ కాంగ్రెస్ గంగారం మహేష్ . మరపల్లి రమేష్. వేణు లతో సుమారు యాభై మంది పైగా పాల్గొన్నారు.

# ఎస్.ఆర్. యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు



**ఎల్కతుర్తి నవంబర్ 11 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం ఆరేపల్లి గ్రామంలో వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎస్సార్ విశ్వవిద్యాలయం వ్యవసాయ విద్యార్థులు ఆరేపల్లి గ్రామపంచాయతీ వద్ద రైతులకు పిఆర్ఏ లో భాగంగా సోషల్ మ్యాప్ వివిధ రకాల పంటల గురించి చార్ట్ వేసి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డి. భూపాల్ రాజ్ సింగ్ స్కూల్ ఆఫ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు డి. నందిత, జి. వైష్ణవి, ఆఫ్రిన్, టి. సంజన, సిహెచ్. సృష్టి, ఇందు లో భాగంగా డాక్టర్ రాథోడ్ ప్రొఫెసర్ టీ. సౌజన్య ప్రొఫెసర్ సాయి కృష్ణ, ప్రొఫెసర్ కార్తీక్, ప్రొఫెసర్ దివ్య, గ్రామ సర్పంచ్ బూరుగుల రామారావు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# సీపిఐఎం పార్టీ నుండి ముడుగం రాజాలింగు బహిష్కరణ



**జగిత్యాల నవంబర్ 11 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఐఎం) కార్యాలయంలో జిల్లా కమిటీ విస్తృత సమావేశము జరుపుకోవడం జరిగింది, మీడియా సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐఎం జిల్లా కార్యదర్శి జి. తిరుపతి నాయక్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణనికి విరుద్ధంగా ధర్మపురి నియోజకవర్గంలో శాసనసభకు ఇండిపెండెంట్గా నామినేషన్ ఇవ్వడం ద్వారా పార్టీ నుంచి సస్పెండ్ ప్రాథమిక సభ్యతానికి రద్దు చేయడం జరిగింది అన్నారు. గత 20 సంవత్సరాల నుంచి ప్రజాసంఘాలో పనిచేసుకుంటూ పార్టీ విరుద్ధంగా పనిచేసేది. ఆయనను ఎన్నోసార్లు చెప్పిన పెడచెవిన పెట్టినాడు. పార్టీ సిద్ధాంతను వ్యతిరేకంగా పనిచేస్తున్నాడు అన్నారు. ఈరోజు నుంచి పార్టీ, ప్రజా సంఘాలతో ఎలాంటి సంబంధం ఉండదు, ఆయనకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదు చెప్పారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కమిటీ నాయకురాలు ఇందూరి సులోచన, పార్టీ జిల్లా నాయకులు కోమటి చంద్రశేఖర్, వేలుమలపల్లి వెంకటాచారి, సిరికొండ చంద్రన్న పాల్గొన్నారు.

# భోలక్ పూర్‌లో చిన్నారుల బొమ్మల కొలువు




**సనత్ నగర్ నవంబర్ 11 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం చిన్నారుల మధ్య దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ లోని నర్సరీ, ఎల్.కే.జీ. యూకేజీ స్టూడెంట్స్ సాంప్రదాయ దుస్తులు ధరించి, బొమ్మల కొలువును పెట్టి, పూజలు చేశారు. స్కూల్ ఆవరణలో టపాకాయలు కాల్చి, దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా చిన్నారులు నృత్యాలు చేసి, మిఠాయిలు పంచుకొని, దీపావళి వేడుకలను ఎంజాయ్ చేశారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ.... చిన్నారులకు మన పండుగలు, సంప్రదాయలపై అవగాహన కల్పించేందుకు గాను ఏడాదిలో వచ్చే పండుగలను సంప్రదాయనుసారంగా స్కూల్ లో నిర్వహిస్తున్నామన్నారు. పండుగల విశిష్టతను చిన్నారులకు వివరించారు. వేడుకల్లో స్కూల్ బోధన సిబ్బంది, చిన్నారుల పేరేంట్స్ పాల్గొన్నారు.

# రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు




**జగిత్యాల నవంబర్ 11 (ప్రజామంటలు):** పట్టణంలోని రవీంద్ర ప్లే స్కూల్లో ఈరోజు దీపావళి సంబరాలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా విద్యార్థులు "క్రాకర్స్ వద్దు – పర్యావరణం ముద్దు" అనే నాటిక ద్వారా పర్యావరణ పరిరక్షణ కొరకు క్రాకర్స్ వాడొద్దు అనే సందేశాన్ని ఆహుతులకు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులంతా స్కూల్ ఆవరణలో దీపాలను వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకులు సుమన్ రావు మాట్లాడుతూ టపాసులు కాల్చడం ద్వారా పర్యావరణంను మనం నాశనం చేసిన వాళ్ళం అవుతామని కావున దీపావళి రోజు టపాసులు కాల్చకుండా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ఈరోజు నుండి ప్రతి విద్యార్థి తన పుట్టినరోజున ఒక మొక్కను నాటి దాని పర్యవేక్షణ కూడా తానే చూడాలని తెలియజేస్తూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లే స్కూల్ నిర్వాహకులు కే. సుమన్ రావు మరియు పాఠశాల డైరెక్టర్ బి. శ్రీధర్ రావు, బి హరిచరణ్ రావు, జె. మౌనిక, జె. రాజు, కె. కిషన్ లతోపాటు విద్యార్థులు పోషకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



శాసనసభ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల పట్టణ 20వ వార్డులో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు హామీల అభయహస్తం పథకం అమలు గురించి వివరిస్తూ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరిన ముఖ్య నాయకులు

# సాగర తీరంలో శ్రీహరికోట సెటప్

## ఆకట్టుకుంటున్న చంద్రయాన్ 3 రాకెట్ లాంచింగ్ - రోవర్

## స్టూడెంట్స్, యువతను ఆకట్టుకుంటున్న కలర్స్ ఉత్సవ్ మేళా






**సికింద్రాబాద్ నవంబర్ 11 ( ప్రజామంటలు ):** హుస్సేన్ సాగర్ తీరంలో ఏర్పాటు చేసిన కలర్స్ ఉత్సవ్ మేళా అందరిని ఆకట్టుకుంటుంది. శ్రీహరికోట సెటప్ తో చంద్రయాన్ -3 సెటప్ తో నేరుగా చంద్రయాన్ లాంచింగ్, చంద్రుడి దక్షిణ ధృవంపై రోవర్ ల్యాండింగ్ దృశ్యాలను నేరుగా తిలకించే అద్భుత అవకాశం కల్పించారు. మనం సినిమాల్లోనే చూసే ఏలియన్స్ ఇతరత్రా జంతువులను లైవ్‌లో చూసే విధంగా స్పేస్ సెటప్‌ను ఏర్పాటుచేశారు. ఈ సెటప్‌లోకి ప్రవేశించగానే అంతరిక్షంలోకి వెళ్లిన అనుభూతి కలుగుతుంది. ఇంత అద్భుతంగా పీపుల్స్ ప్లాజా వేదికగా ఏర్పాటుచేసిన కలర్స్ ఉత్సవ్ మేళ నగర వాసులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. కుటుంబ సమేతంగా విచ్చేసే వారికి విజ్ఞానంతో పాటు వినోదం, ఆహ్లాదాన్ని అందిస్తున్న కలర్స్ ఉత్సవ్ మేళాను ప్రతి ఒక్కరు చూడాల్సిందే. స్పేస్ గురించి తెలుసుకోవాలనుకునే వారు ఒక్కసారి ఎగ్జిబీషన్‌ను సందర్భిస్తే కళ్లకు కట్టినట్లుగా చంద్రయాన్ -3 రాకెట్ లాంచింగ్, ల్యాండిగ్ దృశ్యాలు చూడవచ్చు. వీటితో పాటు ప్రత్యేంగా ఏర్పాటుచేసిన గేమింగ్ జోన్, షాపింగ్ మాల్స్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మేళా త్వరలోనే ముగుస్తుందని, ఈ అవకాశాన్ని జంట నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వా హకులు మిర్జా రఫీక్ బేగ్ తెలిపారు.



బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్ గెలుపు కోసం తుంగూర్, కొల్వాయి గ్రామాల గౌడ సంఘ నాయకులను, ఇతర బీసీ సంఘ నాయకులను కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్, లైబ్రరీ చైర్మన్ చెంద్రశేఖర్ గౌడ్, గుడాల రాజేశం గౌడ్, మానాల కిషన్ నాయి

# ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు సెల్ ఫోన్ ద్వారా తెలియ జేయండి



**కోరుట్ల నవంబర్ 11 (ప్రజామంటలు):** ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు సెల్ ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని కోరుట్ల నియోజక వర్గ సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల శాసన సభ నియోజకవర్గంలోని ప్రజలు ఎన్నికలకు సంబంధించిన ఏమైనా ఫిర్యాదు చేయదలచినట్లయితే తన సెల్ నెంబర్ 93924 74779 కు తెలియజేయ వచ్చని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. జగిత్యాల మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్ నందు బస చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# గాంధీ ఆవరణలో మరో గుర్తు తెలియని డెడ్ బాడీ



**సికింద్రాబాద్ నవంబర్ 11 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి ఆవరణలో మరో డెడ్ బాడీ ఘటన వెలుగు చూసింది. చిలకలగూడ ఎస్.ఐ కిషోర్ కథనం ప్రకారం..గాంధీ ఆసుపత్రి ఓపీ బ్లాక్ సమీపంలోని వెయిటింగ్ హాల్ వద్ద దాదాపు 55 ఏండ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి శవం పడి ఉండడాన్ని సెక్యూరిటీ సిబ్బంది గమనించి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గాంధీకి చేరుకొని డెడ్ బాడీ దగ్గర వివరాల కోసం ప్రయత్నించగా, లభించలేదు. దాంతో డెడ్ బాడీని మార్చురీకి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఫొటోలోని వ్యక్తిని గుర్తు పట్టిన వారు తమని సంప్రదించాలని ఎస్.ఐ. కిషోర్ విజ్ఞప్తి చేశారు.

prajamantalau daily pages 12-11)f_times of varha main (13-2).qxd 11/12/2023 6:35 AM Page 6



# నిరంకుశ పాలనను అంతమొందించడమే టీజేఎస్ లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీకి టీజేఎస్ సంపూర్ణ మద్దతు

## టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



**జమ్మికుంట నవంబర్ 11 (ప్రజామంటలు):** రాష్ట్రంలో కెసిఆర్ నిరంకుశ పాలనను అంతమొందించడం లక్ష్యంగా తెలంగాణ జన సమితి ఈ ఎన్నికల్లో ముందుకు సాగుతుందని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గడ్డంలో జరిగిన టీజేఎస్ ముఖ్య కార్యకర్త సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను కేసీఆర్ మరచిపోయాడన్నారు. ప్రభుత్వం ఎవరికి అందుబాటులో లేకుండాపోయిందని, కేసీఆర్ అన్నీ తానై వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. భూమండలంలో ఎవరినైనా కలువచ్చు కానీ కేసీఆర్ ని కలువలేమన్నారు. కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశాడని విమర్శించారు. ఈ నిర్మాణానికి ప్రధాని మోడీ 18 రకాల అనుమతులు ఇచ్చాడని అందుకే ఎన్ని ఫిర్యాదులు వచ్చినా విచారణ చేపట్టడం లేదన్నారు. ప్రభుత్వ విద్యను ప్రవేట్ పరం చేసిందని, సామాన్యులకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 3 వేల పాఠశాలను మూసేశారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరు ఊరుకు బెల్టు షాపులు పెట్టి జనాలను తాగుడుకు అలవాటు చేయించాడని మండిపడ్డారు. ఉద్యోగ కల్పనలో ప్రభుత్వం విఫలమైందని, ప్రశ్నాపత్రాలు అమ్ముకోవడంలో కేసీఆర్ కుటుంబం కోట్ల రూపాయలు దండుకున్నదన్నారు. ఉద్యోగ పరీక్ష రద్దు వల్లే ప్రవళిక ఆత్మహత్య చేసుకున్నదన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని భావించి కేటీఆర్ ప్రవళిక ఆత్మహత్యను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. రాష్ట్రంలో భూ కబ్జాలు అవినీతి పెరిగిపోయిందన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు జిల్లా ఏర్పాటుకు అన్ని అవకాశాలున్న ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లా ఏర్పాటుకు తమ వంతు కృషి చేయాలని జేఏసీ నాయకులు కోదండరామ్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లా ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. తెలంగాణ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో బతికేందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు బిఆర్ఎస్, బిజెపి పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్, మహి ళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిళ్ల స్రవంతి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మోరే గణేష్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కర్రే సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయమునకు విచ్చేసిన వేద పండితులచే హెూమం



**కొడిమ్యాల నవంబర్ 11 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయము పునర్నిర్మాణంలో భాగంగా శనివారం ఆలయ ఆవరణలో ఉన్నపాత ఉప ఆలయాలు అయిన ఆంజనేయస్వామి మరియు నవగ్రహాల గుడులను తొలగించే భాగంలో వేద పండితులు జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు వారి శిష్య బృందంతో కలిసి ప్రత్యేక పూజలు హెూమం నిర్వహించి ఆంజనేయ స్వామి విగ్రహం, నవగ్రహాలను కదిలించడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమాలు వేద పండితులు వారి శిష్య బృందం ఆలయ అర్చకులు నాగరాజు రమేష్, దాతలు భక్తులు నిర్మాణ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.

# ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ ధూంధాం ప్రచారం



**ఎల్కతుర్తి నవంబర్ 11 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని ఎమ్మెల్యే సతీష్ బాబు తనయుడు ప్రచార రథంతో కళాకారులతో వెంట గడప గడప ప్రచారం ప్రారంభించారు. తన తండ్రి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకుంటూ ప్రతి ఇంటికి వెళ్లడం జరిగినది ప్రతిరోజు మండలం మొత్తం తిరిగి ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బిఆర్ఎస్ చేసిన పనులన్నీ తెలియపరుస్తున్నారు. అతని వెంట బిఆర్ఎస్ కార్యకర్తలు మండల పార్టీ ప్రెసిడెంట్ గొడిశల సమ్మయ్య, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామానికి చెందిన ఒడ్డెర సంఘం 150 కుటుంబలు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం పత్రం అందజేశారు.

# కౌశిక్ రెడ్డికి సొంత గ్రామం వీణవంకలో ఎదురుదెబ్బ

## బీఆర్ఎస్ పార్టీకి మాజీ జడ్పిటిసి, మాజీ సర్పంచ్ రాజీనామా

## పాడి కౌశిక్ రెడ్డి ఆగడాలు భరించలేక పార్టీ వీడుతున్నామని ప్రకటన



**జమ్మికుంట నవంబర్ 11 (ప్రజామంటలు):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డి సొంత గ్రామానికి చెందిన మాజీ ప్రజప్రతినిధులు పార్టీకి రాజీనామా. కరీంనగర్ జిల్లా వీణవంక మండల మాజీ జెడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు హామీద్, మాజీ ఉపసర్పంచ్ సమ్మరెడ్డి తో పాటు పలువురు నాయకులు 100 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆగడాలు బరించలేక పార్టీ వీడుతున్నామని ప్రకటించారు. అనవసర విషయంలో కేసులు పెట్టి జైలు కు పంపించి ఇబ్బందులకు గురిచేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీకి కట్టుబడి ఉన్నామని, కానీ కౌశిక్ రెడ్డి తీరుతో మాలాంటి వ్యక్తులు ఎంతో మంది ఇబ్బందులకు గురయ్యారనీ వాపోయారు. కార్యకర్తలతో చర్చించి త్వరలోనే ఏ పార్టీలోకి చేరేది తమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

# “జలకళ” ను అడ్డుకుంటున్న ప్రతిపక్ష జలగలు

## అభివృద్ధి నిరోధకులను ఓటుతో తరిమికొట్టండి

## గౌరవెల్లి ప్రాజెక్టు ప్రారంభం అడ్డుకుంటున్న కాంగ్రెస్

## లేని వన్యప్రాణులు ఉన్నట్లుగా చిత్రీకరణ

## ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇంచార్జ్ ఇనుగాల పెద్దిరెడ్డి



**భీమదేవరపల్లి నవంబర్ 11 (ప్రజామంటలు):** హుస్నాబాద్ అభివృద్ధిని, గౌరవెల్లి ప్రాజెక్టు జలకళను అడ్డుకుంటున్న కాంగ్రెస్ జలగలను, అభివృద్ధి నిరోధకులను ఓటుతో తరిమి కొట్టాలని ఎమ్మెల్యే సతీష్ కుమార్, ఎన్నికల ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రబెల్లి, గొల్లపల్లి, ముస్తఫాపూర్, గట్ల నర్సింగాపూర్ గ్రామాల్లో భారాస అభ్యర్థి, ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ కల్లిబొల్లి మాటలు నమ్మొద్దుఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ వాళ్ళ కల్లి బొల్లి కబుర్లు నమ్మకండని అన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు అన్ని ఆగిపోతాయని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ ప్రారంభం అడ్డుకుంటున్న కాంగ్రెస్రైతుల సాగునీటి, తాగునీటి కష్టాలను తగ్గించాలన్న ఉద్దేశంతో నిర్మాణం చేపట్టిన గౌరవెల్లి ప్రాజెక్టు ప్రారంభం కాకుండా అడ్డుకున్నారని ఎద్దేవా చేశారు. లేని వన్యప్రాణులు ఉన్నట్లుగా చిత్రీకరణఎన్నికల ఇన్చార్జి పెద్దిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి చెందాలంటే అది మీ చేతుల్లోనే ఉందని అన్నారు. లేని వన్యప్రాణులను ఉన్నట్టుగా చిత్రీకరించి ప్రతిపక్ష పార్టీలు కొంతమంది ప్రాంత వాసులను రెచ్చగొట్టి, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసులు వేయించి ప్రాజెక్టును అడ్డుకున్నారని ఆరోపించారు. అలాంటి వారికి ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. రైతు క్షేమంగా ఉండాలన్నా, ప్రజలంతా సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉండాలన్న “కారు” గుర్తుకు ఓటు వేసి కేసిఆర్ కు మద్దతు పలకాలని అన్నారు. కెసిఆర్ మార్గదర్శకంలో హుస్నాబాద్ ను అభివృద్ధి పథంలో నిలుపుతున్న సతీష్ కుమార్ ను దీవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, మండల అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, వైస్ ఎంపీపీ మాడుగుల ఎర్రా, గ్రామ సర్పంచ్ గూడ కవిత రాజ్ కుమార్, ఉప సర్పంచ్ అల్లం సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు గుతుపల సతీష్, యూత్ అధ్యక్షులు గుడికందుల సంజీవ్, దేవస్థానం డైరెక్టర్ సతీష్, కాలేరు శివాజీ, భూక్య అర్జున్, చిలుక భాస్కర్, గుతుపల కల్పన, రేన రజినీకాంత్, గూడ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాను చిత్తుచేసిన ఆస్ట్రేలియా

వరల్డ్ కప్ 2023లో భాగంగా పూణే స్టేడియంలో ఆస్ట్రేలియా-బంగ్లాదేశ్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. 8 వికెట్ల తేడాతో బంగ్లాని చిత్తు చేసింది. 307 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. 44.4 ఓవర్లలో కేవలం రెండు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో ఆసీస్ బ్యాటర్ మిచెల్ మార్ష్ 177 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్ లో 9 సిక్స్ లు, 17 ఫోర్లు ఉన్నాయి. ఆస్ట్రేలియా బ్యాటింగ్ లో స్మిత్ 63, వార్నర్ 53 పరుగులు చేశారు. ఇదిలా ఉంటే ఆస్ట్రేలియా ఇప్పటికే సెమీస్ కు చేరింది. 16న సెకండ్ సెమీస్ లో సౌతాఫ్రికా తో ఆసీస్ తలపడనుంది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 306 పరుగులు చేసింది. బంగ్లా బ్యాటర్లలో అత్యధికంగా హృదోయ్ 74 పరుగులు చేశాడు. ఓపెనర్లు తంజీద్ హసన్ 36, లిటన్ దాస్ 36, శాంతో 45, మహ్మదుల్లా 32, ముష్ఫికర్ రహీం 21, మెహిదీ హసన్ మిరాజ్ 29 పరుగులు చేశారు.

# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచార సామాగ్రికి అనుమతి తప్పనిసరి

## ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశిష్



**జగిత్యాల నవంబర్ 11 (ప్రజామంటలు):** శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు విధిగా తమ ప్రచార సామాగ్రి కి సంబంధించిన అంశాలపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అనుమతి తప్పనిసరి అనీ, లేనట్లయితే చర్యలు తప్పవని ఎన్నికల వ్యయ పరిశీలకులు షిల్ ఆశిష్ అన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఎన్నికల అధికారిణి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషతో పాటుగా అదనపు కలెక్టర్ బిఎస్.లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు షిల్ ఆశిష్ మాట్లాడుతూ... ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాదిలాంటివన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తు.చ తప్పకుండా పాటించాలనీ...వాటి అమలు కోసం ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు ఎంసిసి,ఎంసిఎంసి కమిటీలు బాధ్యతతో పని చేయాలన్నారు. శాసనసభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్ల వద్దకు వేళ్లేందుకు గాను ఉపయోగించే ప్రచార సామాగ్రికి విధిగా అనుమతి తీసుకోవలసి ఉంటుందన్నారు.అనుమతి లేనట్లయితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.అలాగే, క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్న తనకు ఎంసిఎంసి అనుమతి లేని ప్రచార సామాగ్రిని గుర్తించడం జరిగిందని వివరించారు.వెంటనే అనుమతి లేని వాటికి సంబంధించి, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పార్టీల అభ్యర్థులు తమ తమ ప్రచార కరపత్రాలపై ప్రింటర్ పేరు, ప్రచురణకర్త పేరు, సంఖ్య లాంటి వివరాలు లేని వాటిని సైతం గుర్తించడం జరిగిందనీ..ఆయా కరపత్రాలకు ఎంసిఎంసి అనుమతి కూడా కొన్నింటికి లేదన్నారు. వెంటనే సంబంధిత అభ్యర్థులపై లేదా ప్రింటర్ లపై గానీ చర్యలు తీసుకోవాలని...ఎంసిఎంసి కఠినంగా వ్యవహరించకతప్పదన్నారు. అభ్యర్థుల ప్రచారానికి సంబంధించి ఆడియో, వీడియో విజువల్స్ ను స్క్రిప్ట్ తో సహా క్షుణ్ణంగా పరిశీలించి అనుమతి ఇవ్వాలన్నారు.అన్ని రాష్ట్రాలకన్నా తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రశాంతంగా ఉందన్నారు.మంచి వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయన్న ఆశాభావాన్ని ఎన్నికల పరిశీలకులు షిల్ ఆశిష్ వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంసిఎంసి సెక్రటరీ ఎన్.భీమ్ కుమార్, ఎంసిసి నోడల్ అధికారి సుధీర్, జిల్లా గ్రీవెన్స్ నోడల్ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా కంట్రోల్ రూం ఇంచార్జి రఘువరన్, జిల్లా ట్రెజరీ అధికారిని సోఫియా, ఎంసిఎంసి సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, రవీందర్, ఎస్. శ్రీధర్, తదితరులు పాల్గొన్నార

# దొరల కాళ్ల దగ్గర బీ ఫారం పెట్టిన బండి

## బీసీ ల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టిన బండి సంజయ్

## తుల ఉమ సంచలన వ్యాఖ్యలు



**వేములవాడ /కోరుట్ల నవంబర్ 11 (ప్రజామంటలు):** వేములవాడ నియోజకవర్గం బీజేపీ పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఆసక్తిని రేపుతున్నాయి. నిన్న తుల ఉమకు బీజేపీ టికెట్ ఇచ్చినట్టే ఇచ్చి చివరి నిమిషములో లాగేసుకొన్న విషయం తెలిసిందే. ఈటెల వర్సెస్ బండి సంజయ్ ల మధ్య జరిగిన టికెట్ పోరు వండే మ్యాచ్ లా కాకుండా టెస్ట్ మ్యాచ్ లా సాగి చివరకు ట్వంటీ మ్యాచ్ లా జరిగి బండి సంజయ్ విజయం సాధించారు. ఈ పోరు ఎలా ఉన్నా దీనిలో బలి అయినది తుల ఉమ అని వేములవాడ ప్రజలు గుస గుస లాడుకుంటున్నారు. చివరగా చెన్నమనేని వికాస్ టికెట్ సాధించారు. తుల ఉమ మీడియాతో మాట్లాడుతూ.... బీజేపీ వాళ్లకు నాతో మాట్లాడే దమ్ము లేదని ఎవరో చెప్పిన మాటలు విని నా రాజకీయ జీవితాన్ని బొంద పెట్టడం ఎంత వరకు న్యాయం అని ప్రశ్నించారు. బండి సంజయ్ దొరల కాళ్ల దగ్గర బీ ఫారం పెట్టి మాకు దొరలె దిక్కు మీరు లేకపోతె మాకు బ్రతుకు లేదు అన్నట్టుగా వ్యవహరించాడని ఎద్దేవా చేశారు. చివరి నిమిషములో ఇలా చేసినందుకు బీసీ ల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టారని తాను భాదతో చెపుతున్న మాటలని అన్నారు. బీజేపీ ఎవరు కూడా నా దగ్గర కు వచ్చే ప్రయత్నం చేసినా రానివ్వనని ఇంకా ఏమున్నది రావడానికి అని అన్నారు. ఇది జరిగిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ మరియు కాంగ్రెస్ నుండి కూడా నాయకులు వెళ్లి మాట్లాడినట్టు తమ పార్టీలోకి రావాలని ఆహ్వానించినట్లు సమాచారం. ఈ విషయం తెలిసిన వెంటనే స్వతంత్ర అభ్యర్థి గా నామినేషన్ వేసినట్లు తెలుస్తున్నది. భవిష్యత్ కార్యాచరణ తెలుపుతానని ఆమె మీడియాతో తెలిపారు.

# బిఆర్ఎస్‌లో అసమ్మతి గళం

## బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలపై చిన్న చూపు

## గ్రూపు రాజకీయాలతో రెండుగా చీలిన బిఆర్ఎస్ పార్టీ

## రాజీనామా యోచనలో మండల ముఖ్య నాయకుడు!

## అదే బాటలో పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, ముఖ్య నాయకులు?!

**చిగురుమామిడి నవంబర్ 11 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలో గత నాలుగైదు సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయి గ్రూపు రాజకీయాలకు తెర లేపింది. శాసనసభ ఎన్నికల వేళ వర్గ పోరు తారస్థాయికి చేరుకొని వర్గాల ఆధిపత్యపు తీవ్రతను ప్రదర్శిస్తున్నాయి. మండలంలో ముఖ్యమైన పదవులలో ఉన్న ఇద్దరు ప్రజా ప్రతినిధుల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే విధంగా రాజకీయ వేడిని రాజేస్తున్నాయి. పార్టీ ఆవిర్భావం నుండి నిస్వార్థంగా పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వడం లేదని ఒక వర్గం ఆరోపిస్తున్నారు. భజన పరులకు పెద్ద పీట వేయడం పార్టీ కార్యక్రమాల్లో ప్రభుత్వ నిధుల మంజూరులో పనుల ప్రతిపాదనలలో, వర్క్ ప్రోసిడింగ్లో ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల బాధ్యతలు కూడా తమ అనునువ్యులకు అప్పగించడంతో ఇంకో వర్గం తమకు ప్రాధాన్యత లేదని పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్గ పోరు నడుస్తుండగా స్థానిక శాసన సభ్యులు పట్టించుకోకపోవడం, సమన్వయం చేయకపోవడంతో ఒక వర్గం తీవ్ర అసమ్మతితో ఉంది. మండల ముఖ్య నాయకుడు ఎన్నికల సమయంలో కూడా ప్రచారానికి దూరంగా ఉండడం రాజీనామా యోచనలో ఉండి పార్టీని వీడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనతోపాటు మండలంలోని పలువురు సర్పంచులు ఉప సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో రాజీనామా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.



జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కొమరవెల్లి కిషన్ తనయుడు నిఖిల్ జిఎస్టి ఇన్స్పెక్టర్ గా బెంగళూరులో పదవి బాధ్యతలు స్వీకరించాడు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన నిఖిల్ కు శాతవాహన పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వి. ప్రభాకర్ రావు, జోగినపల్లి రవీందర్ రావు, మామిడాల లక్ష్మీనారాయణ, దుర్గా సిటీ కేబుల్ అధినేత మంద మల్లేశం గౌడ్, వనమాల గంగాధర్, చుక్క గంగారెడ్డి, సిరిసిల్ల రాజేంద్ర శర్మ, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్నికల ప్రచార రథాల నెంబర్లు కనిపించడం లేదు

### వెహికల్ ను ఫ్లెక్సీలతో పూర్తిగా కప్పేస్తున్నారు



**సికింద్రాబాద్ నవంబర్ 11 (ప్రజామంటలు):** ఎన్నికల వేళ అభ్యర్థుల ప్రచార రథాల ప్రాముఖ్యత ఎంతో ఉంటుంది. ఉదయం నుంచి రాత్రి వరకు మైకులతో ఊరూరా, గల్లీ, గల్లీల్లోకి వెళ్ళి అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తుంటారు. అయితే ఆయా పార్టీల ప్రచార రథాల వాహనాలు కనిపించకుండా, కనీసం ఒక్క సెంటీమీటర్ కూడ ఖాళీ స్థలం లేకుండా వెహికల్స్ చుట్టూరా ఫ్లెక్సీలు, పోస్టర్లు, రాతలతో పూర్తిగా నింపేస్తున్నారు. దాంతో చాలా ప్రచార రథాల వెహికల్స్ రిజిస్ట్రేషన్ నెంబర్లు బయటకు కనిపించడం లేదు. అత్యవసర పరిస్థితుల్లో వెహికల్స్ నెంబర్స్ అవసరం పడుతాయి. అటు అభ్యర్థులు, ఇటు రవాణా శాఖ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## కొండగట్టుకు బిఆర్ఎస్ నాయకుల పాదయాత్ర



**కొడిమ్యాల నవంబర్ 11 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రొడ్డ శరత్, కొడిమ్యాల వార్డు సభ్యులు మొగిలి రాకేష్ నాయకులు నయీమ్, మొగిలి, చందు కొండాపూర్ యూత్ ప్రెసిడెంట్ గుండు రమేష్ మహేష్ చేప్యాల్ యూత్ ప్రెసిడెంట్ ప్రశాంత్ అజయ్ కోనాపూర్ ప్యాక్స్ డైరెక్ట్ సత్యనారాయణ, ప్రసాద్, శంకర్, రమేష్, భువనేశ్వర్ ఇతర యువ నాయకులు అందరం కలిసి కొండగట్టు ఘాటు రోడ్డు నుండి పాదయాత్ర చేసుకంటు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ముచ్చటగా 3 వ సారి ముఖ్యమంత్రి గా కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరియు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా బోయినిపల్లి వినోద్ కుమార్ 2వ సారి చొప్పదండి శాసనసభ్యులుగా సుంకె రవిశంకర్ లు భారీ మెజారిటీతో గెలవాలని వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు

### కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

### రామ కిష్టయ్య సంగన భట్ల




**జగిత్యాల నవంబర్ 11 (ప్రజామంటలు):** రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా ఎన్నికల అధికారి అధికారిణి కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. జగిత్యాల కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని కొరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాలలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు నిర్ణిత వ్యవధిలో పూర్తీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 6,99,203 ఓటర్లు కాగా ఇందులో 3,37,919 పురుషులు, 3,61,254 మంది మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్ల వివరాలు, వయో వృద్ధులు, దివ్యాంగులు, యువతి యువకులు, సర్విస్ ఓటర్లు, థర్డ్ జెండర్ల, తదితర వివరాలను వివరించారు. అలాగే జిల్లాలోని పోలింగ్ సిబ్బంది, జిల్లాలో 18 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 18 ఎస్.ఎస్.టి, 18 ఎం.సి.సి., 6 వీడియో టీం లు, 91 సెక్టోరల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 7 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, జిల్లాలో 8 చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఇప్పటి వరకు 1,024 కాల్స్ రావడం జరిగిందని, ముఖ్యంగా ఎపిక్ కార్డులు, మార్పులు-చేర్పులు, సవరణల, తదితర అంశాలకు సంబంధించిన కాల్స్ రావడం జరిగిందని వివరించారు. సి-విజిల్ యాప్ లో ఇప్పటి వరకు 251 ఫిర్యాదులు అందగా 222 సరైన వాటికీ సమాధానాలు అందించడం జరిగిందని, 28 కాల్స్ అసత్యంగా గుర్తించామని, మిగతా ఒకటి పెండింగ్లో ఉందని తెలిపారు. వంద నిమిషాలలో అ ప్రాంతానికి టీంలు చేరుకోవాల్సి ఉండగా 73 నిమిషాలలో చేరుకొని సమస్యను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా స్వీప్ కార్యక్రమంలో భాగంగా సి-విజిల్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకునే విధంగా ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించమని వివరించారు. సువిధ యాప్ లో 480 దరఖాస్తులు అందగా, ఇప్పటి వరకు 403 దరఖాస్తులకు మంజూరు ఉత్తర్వులు అందించామని, మరో 20 పురోగతిలో ఉన్నవని, 45 దరఖాస్తులు తప్పుగా భావించి రద్దు పరచడం జరిగిందని, మిగతా 12 పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటిలో ఇప్పటి వరకు 1 కోటి, 27 లక్షల, 5 వేల, 790 రూపాయలు పట్టుబడగా నిర్ధారణ చేసి అట్టి సొమ్మును సంబంధిత వారికీ అందించడం జరిగిందని అన్నారు. అబ్సేంటి ఓటర్లకు 12-%ణ% ఫారం, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి 12 ఫారం అందించి ఓటు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మీడియా సర్టిఫికేట్ మానిటరింగ్ కమిటి ద్వారా వార్తా పత్రికలు, అడ్వర్టైజ్ మెంట్లు, టి.వి. చానళ్ళలో వస్తున్నా పెయిడ్ న్యూస్ ను గుర్తించడం జరిగి తదుపరి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని 3 నియోజకవర్గాలకు పంపిణి, రిసివింగ్ కేంద్రాలను, ఓట్ల లెక్కింపు కేంద్రాలను గుర్తించి పనులు పూర్తీ చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 4.18 కోట్ల విలువ గల సరుకులు, మద్యం, నగదు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం ఐడిగఓసి లో ఏర్పాటు చేసిన 1950 హెల్ప్ లైన్, జిల్లా కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటి, మీడియా సెంటర్లను పరిశీలకులు, అధికారులు పరిశీలించారు. ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, జగిత్యాల, ధర్మపురి, నియోజకవర్గాల పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర, పోలిస్ పరిశీలకులు వివేకానందా సింగ్, వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్, రిటర్నింగ్ అధికారులు దివాకర, నరసింహ మూర్తి, రాజేశ్వర్, అదనపు ఎస్పి ప్రభాకర్, సహాయ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## క్రిస్ గేల్ రికార్డుపై కన్నేసిన రోహిత్ శర్మ

2023 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా తమ చివరి లీగ్ మ్యాచ్‌ని ఆదివారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో నెదర్లాండ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని నిలబెట్టుకోవాలని టీమ్ ఇండియా ప్రయత్నిస్తోంది. ఈ మ్యాచ్‌లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ కొత్త ప్రపంచ రికార్డు సృష్టించే అవకాశం ఉంది. అతను క్రిస్ గేల్ అత్యధిక సిక్సర్ల రికార్డును బద్దలు కొట్టే అంచున ఉన్నాడు. 2023 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ చివరి 8 లీగ్ మ్యాచ్‌ల్లో 22 సిక్సర్లు కొట్టాడు. అతని ఫామ్‌ను బట్టి చూస్తే నెదర్లాండ్స్‌పై కూడా అతని బ్యాట్ మెరుపులు కురిపించే అవకాశాలున్నాయి. నెదర్లాండ్స్‌పై రోహిత్ శర్మ తన ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు కొట్టినట్లయితే, అతను ప్రపంచ కప్‌లో ఒకే ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్‌గా క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొడతాడు. 2015లో మొత్తం 26 సిక్సర్లు బాదిన క్రిస్ గేల్ ఒక్క ప్రపంచకప్ ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. అలాగే, ఒక సిక్సర్ కొట్టడం ద్వారా, వన్డే ప్రపంచకప్‌లో ఒక ఎడిషన్‌లో కెప్టెన్‌గా అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్‌గా ఇయాన్ మోర్గాన్‌ను అధిగమించే అవకాశం రోహిత్‌కి ఉంది. ఒక ఎడిషన్‌లో ఎక్కువ సిక్సర్లు బాదిన ఆటగాళ్లలో క్రిస్ గేల్ తర్వాత ఆస్ట్రేలియా ఆటగాడు మ్యాక్స్‌వెల్ ఉన్నాడు. 2023 ప్రపంచకప్‌లో మాక్స్‌వెల్ ఇప్పటివరకు 22 సిక్సర్లు బాదాడు. అతని తర్వాత 22 సిక్సర్లు కొట్టిన రోహిత్ శర్మ ఉన్నాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ కూడా అదే సంఖ్యలో సిక్సర్లు కొట్టాడు. చిన్నస్వామి స్టేడియంలో రోహిత్ శర్మ రికార్డును పరిశీలిస్తే.. ఇప్పటివరకు బెంగళూరులో రోహిత్ రెండు సెంచరీలు సాధించాడు. అదే మైదానంలో ఆస్ట్రేలియాపై 9 పరుగుల ఇన్నింగ్స్ కూడా ఉంది.

# ప్రపంచకప్ తర్వాత కెప్టెన్సీకి బాబర్ గుడ్ బై..!

ఈ ప్రపంచకప్‌లో పాకిస్థాన్ క్రికెట్ జట్టు తీవ్ర నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఫేవరేట్స్ లో ఒక జట్టుగా బరిలోకి దిగిన పాకిస్తాన్ తగినంత రీతిలో రాణించకపోవడంతో సెమీస్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ ప్రపంచకప్ అనంతరం బాబర్ అజామ్ వైట్ బాల్ ఫార్మాట్ కెప్టెన్సీ నుంచి తప్పుకుంటాడని కొన్ని మీడియా కథనాలలో పేర్కొంది. బాబర్ కెప్టెన్సీ పాకిస్తాన్ క్రికెట్ బోర్డులో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. బాబర్ ఆజమ్ కు భారీ షాక్ ఇచ్చేందుకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సిద్ధమైనట్లు తెలుస్తుంది. ప్రపంచకప్ అనంతరం బాబర్ ఆజం కెప్టెన్సీ పదవి ఊడనున్నట్లు సమాచారం. ఈ వరల్డ్ కప్ లో బాబర్ కెప్టెన్సీపై పీసీబీ సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. కొన్ని మీడియా కథనాల ప్రకారం.. పాకిస్తాన్ డ్రెస్సింగ్ రూమ్ కూడా కెప్టెన్సీ పరంగా రెండు భాగాలుగా విభజించబడింది. ఒక భాగం బాబర్‌ను కోరుకుంటుండగా.. మరొకటి షాహీన్ షా అఫ్రిదిని కోరుకుంటుంది. ఇదిలా ఉంటే.. ప్రపంచకప్ తర్వాత బాబర్ ఆజం కేవలం ఒక ప్లేయర్ గా మాత్రమే కొనసాగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు ఈ వరల్డ్ కప్ లో పేలవ ప్రదర్శన వల్ల కొందరి ఆటగాళ్లపై వేటు పడనుంది. పాకిస్తాన్ వార్తా ఛానెల్ జియో సూపర్ నివేదిక ప్రకారం.. ప్రపంచ కప్ తర్వాత బాబర్ అజామ్ వన్డే, టీ 20 ఫార్మాట్‌ల కెప్టెన్సీ నుండి తప్పుకోవచ్చు. అయితే.. దీనికి సంబంధించి బాబర్ లేదా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు నుండి ఇంకా అధికారిక సమాచారం లేదు.




## ఎస్సీల వర్గీకరణ విశ్వరూప మహాసభ కు తరలివెల్లిన

### బొమ్మకల్ గ్రామ మాదిగలు



**సైదాపూర్ నవంబర్ 11 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామంలో హైదరాబాద్ పరీడ్ స్టేడియంలో మాదిగ ల విశ్వరూప మహాసభను వీక్షించడానికి సైదాపూర్ మండల్ బొమ్మకల్ గ్రామం నుంచి ఎస్సీ కుల నాయకులు కొంతమంది స్వచ్ఛందంగా ప్రభుత్వ ఆర్టీసీ బస్సులో తరలి వెళ్లారు, ఇట్టి ఈ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేపెట్టిన విశ్వరూప మహాసభకు , భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు ముఖ్య అతిథిగా వస్తున్నారు. ఇట్టి సభలో ప్రధాని మోడీ ఎస్సీ వర్గీకరణ రానున్న ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో చేయాలని వారు డిమాండ్ హైదరాబాద్ తరలి వెళ్లారు. మహాసభను ఉద్దేశించి ప్రధాని మోడీ సానుకూలంగా స్పందించి మాదిగ, మాదిగ ఉప కులాల ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తూ బొమ్మకల్ గ్రామ యువకులు హైదరాబాదుకు స్వచ్ఛందంగా తరలి వెళ్లారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా ఇప్పటివరకు ఎస్సీల వర్గీకరణ గురించి ఎప్పుడు ప్రస్తావించలేదు. ఇకనైనా ఎస్సీల జీవన విధానంలో మార్పులను బిజెపి ప్రభుత్వం తెస్తుందనే మా ఆశాభావం.

# హ్యాట్రిక్ కొట్టేందుకు టీమ్ ఇండియా సిద్ధం

ఐసీసీ వన్డే ప్రపంచ కప్ 2023 లో నెదర్లాండ్స్ తో టీమ్ ఇండియా తన చివరి లీగ్ మ్యాచ్ ఆడుతుంది. నవంబర్ 12న బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ జరగనుంది. భారత్ ఇప్పటికే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఇలాంటి పరిస్థితుల్లో నెదర్లాండ్స్‌తో జరిగే మ్యాచ్‌లో గెలుపు-ఓటమి భారత్ పాయింట్ల పట్టికపై ఎలాంటి ప్రభావం చూపదు. టీమ్ ఇండియా ఆడుతున్న తీరును చూస్తే.. నెదర్లాండ్స్‌ను ఓడించి, వరుసగా తొమ్మిదో విజయాన్ని నమోదు చేయడం ద్వారా తమ అభిమానులకు దీపావళి కానుకను అందించడానికి ప్రయత్నిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. బెంగళూరులో ఆదివారం పాక్షికంగా ఎండ, ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని అక్యూవెదర్ తెలిపింది. వర్షం కురిసే అవకాశం కేవలం మూడు శాతం మాత్రమే ఉన్నందున వర్షం ఆటను చెడగొట్టే అవకాశం లేదు. తేమ 45 శాతం, మేఘావృతం 18 శాతం. ఇంకా, ఉష్ణోగ్రత 16 నుంచి 28 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంటుందని నివేదిక పేర్కొంది. బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియం బ్యాటింగ్ పిచ్‌గా ప్రసిద్ధి చెందింది. మైదానం చాలా చిన్నది కాబట్టి, ఇక్కడ బౌండరీలు, సిక్సర్ల హోరు ఉండనుంది. గతంలో ఈ మైదానంలో జరిగిన మ్యాచ్‌లే ఇందుకు నిదర్శనం. కాబట్టి, బ్యాటర్లు మంచి స్కోరు చేసేందుకు ఈ పిచ్ ఉపయోగపడుతుంది. సాధారణంగా ఈ పిచ్‌పై టాస్ గెలిచిన కెప్టెన్ ముందుగా బౌలింగ్ చేసే అవకాశం ఉంటుంది.



## స్టార్ స్పోర్ట్స్ పై రోహిత్ ఫ్యాన్స్ ఆగ్రహం

విరాట్ కోహ్లీ ఫ్యాన్స్, రోహిత్ శర్మ ఫ్యాన్స్ మధ్య మరోసారి వైరం బయటపడింది. ఇంతకుముందు వీరి మధ్య జగడం ఉన్నప్పటికీ మళ్లీ బట్టబయలైంది. వరల్డ్ కప్ లో టీమిండియా విజయాలపై స్టార్ స్పోర్ట్స్ విడుదల చేసిన ప్రోమో తంటాలు తెచ్చిపెట్టింది. ఈ ప్రోమోలో ఎక్కువగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ వరించిన ప్లేయర్స్ ను చూపించారు. అందులో కెప్టెన్ రోహిత్ శర్మ లేకపోవడం ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతున్నారు. ఆఫ్ఘానిస్తా తో జరిగిన మ్యాచ్ లో రోహిత్ శర్మ సెంచరీ చేసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును గెలుపొందాడు. అయితే ప్రోమోలో అతను కనబడలేదు. టోర్నీ మొదటి మ్యాచ్ మినహా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నీ మ్యాచ్ ల్లోనూ రాణించాడు. ఆఫ్ఘన్ తో జరిగిన మ్యాచ్ లో శతకం కూడా సాధించాడు. ఇక కింగ్ విరాట్ కోహ్లీ ఈ టోర్నీలో రెండు సెంచరీలు సాధించాడు. అంతేకాకుండా జట్టుకు కావాల్సినప్పుడు పరుగులు అందించిపెట్టాడు. అయితే స్టార్ స్పోర్ట్స్ విడుదల చేసిన ప్రోమో చూశాక విరాట్ కోహ్లీ అభిమానులు ఆనందంగా ఉంటే.. రోహిత్ అభిమానులు మాత్రం ఆగ్రహంతో ఉన్నారు. భారత కెప్టెన్ రోహిత్ శర్మకు వరల్డ్ కప్ ప్రోమోలో చోటు ఇవ్వలేదు. అటు షమీని కూడా ప్రోమోలో చేర్చారు. దాంతో రోహిత్ అభిమానులు స్టార్ స్పోర్ట్స్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీమిండియా కెప్టెన్ కు కనీస గౌరవం కూడా ఇవ్వలేరా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. షేమ్ స్టార్ స్పోర్ట్స్ అంటూ మండిపడుతున్నారు. స్వదేశంలో వన్డే వరల్డ్ కప్ మ్యాచ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో టీమిండియా ఓటమి ఎరుగని జట్టుగా దూసుకెళ్తుంది. టీమిండియా ఆడిన 8 మ్యాచ్ ల్లో అన్నింటిలో గెలిచింది. అయితే ఈ విజయాల్లో ప్రతి ఒక్క ఆటగాడు కీలక పాత్ర పోషించాడు. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగంలో ఆటగాళ్లు అదరగొట్టారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com